


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 9 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 353 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు



## హైదరాబాద్ అభివృద్ధి

# బాధ్యత నాదే



**గల్లీ గల్లీనీ డెవలప్ చేస్తాం. ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ**

**నగర ప్రగతికి 2050 వైబ్రంట్ మాస్టర్ ప్లాన్**

**చంచల్‌గూడ జైలును తరలించి.. కేజీ టు పీజీ విద్యాసంస్థలు**

**చాంద్రాయణగుట్టలో అతిపెద్ద మెట్రోరైలు జంక్షన్**

**రోడ్ల విస్తరణకు రూ.120 కోట్లడిగితే రూ.200 కోట్లు ఇచ్చాం**

**పాతబస్తీ మెట్రోరైలు పనుల శంకుస్థాపనలో సీఎం రేవంత్**

**గోల్కొండలో మైనారిటీ గురుకులాన్ని ప్రారంభించిన సీఎం**

**హైదరాబాద్ మార్చి 8 (అక్షరం న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధి పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని, అందుకే పురపాలకశాఖను తన దగ్గరే పెట్టుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం '2050 వైబ్రంట్ మాస్టర్ ప్లాన్'ను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం ఫలక్‌నుమా సమీపంలోని ఫరూక్‌నగర్ బస్ డిపో వద్ద పాతబస్తీ మెట్రోరైలు ప్రాజెక్టు విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇది ఓల్డ్‌సిటీ కాదు ఒరిజినల్ సిటీ. అసలు హైదరాబాదంటే ఇదే' అని వ్యాఖ్యానించారు. కులీకుతుబ్‌షాల నుంచి నిజాం వరకు నగరాన్ని అభివృద్ధి చేసి అంతర్జాతీయంగా పేరు తీసుకువచ్చారని, దాన్ని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. 2004-14 మధ్యన కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నీళ్లతో పాటు మెట్రోరైలు కూడా వచ్చిందని సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి సిద్ధం చేస్తున్న '2050 వైబ్రెంట్ మాస్టర్ ప్లాన్'లో భాగంగా అక్బరుద్దీన్‌తో కలసి లండన్ నగరాన్ని సందర్శించానని తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని, గుజరాత్‌లో సబర్మతీ నదీ తీరప్రాంతం అభివృద్ధికి ప్రధాని మోదీ పెద్ద ఎత్తున నిధులిచ్చారని, అలాగే మూసీ కోసం కూడా నిధులివ్వాలని ప్రధానిని కోరినట్లు సీఎం తెలిపారు. గండిపేట నుంచి 55 కి.మీ.ల మేర మూసీ నది అభివృద్ధిని ప్రజలు చూస్తారని చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లేవారి కోసం మెట్రోరైలు చాలా అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. 'జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంత వాసులు ఎయిర్‌పోర్టుకు మెట్రోలో వెళ్లరు. కారులోనే వెళ్తారు. వారికి ఎయిర్‌పోర్టు దాకా మెట్రో అవసరం లేదు. కానీ, పాతబస్తీ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లాలనుకునే వారు సాధారణంగా కారులో వెళ్లరు. వారికి వీడ్కోలు పలకటానికి

➤ మిగతా 2లో..

# భక్తవశంకర


**శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు..**

**వేములవాడ, కీసరలో ఘనంగా వేడుకలు**

**ఏడుపాయలలో వనదుర్గా మహా జాతరకు అంకురార్పణ**

**శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు..**

**మహాశివరాత్రి సందర్భంగా పోటెత్తిన భక్తులు**



**వేములవాడ మార్చి 8 (అక్షరం న్యూస్)** మహా శివరాత్రి సందర్భంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ శుక్రవారం తెల్లవారు జామునుంచే భక్తులు ఆ దేవదేవున్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాలతో అభిషేకాలు జరిపారు. ప్రముఖ శైవ క్షేత్రాల్లో వేడుకలను వైభవంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రానికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని రాత్రంతా జాగరణ పాటించారు. సాయంత్రం వేళలో శివదీక్ష స్వాములు స్వామివారిని దర్శించుకున్న అనంతరం.. సాయంత్రం ఆలయ అర్చకులు స్వామివారికి మహాలింగార్చన జరిపారు. రాత్రి 11.35 గంటలకు లింగోద్భవ సమయాన స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

➤ మిగతా 2లో..

## వైద్యసేవల్లో రాష్ట్రానికి

# ప్రపంచస్థాయి గుర్తింపు

### వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి రాజనర్సింహా

**హైదరాబాద్ మార్చి 8 (అక్షరం న్యూస్):** వైద్యసేవల్లో రాష్ట్రానికి ప్రపంచస్థాయి గుర్తింపును తెచ్చేందుకు ఇక్కడి వైద్యులు నిరంతరం కృషి చేస్తున్నారని వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కొనియాడారు. రాష్ట్రంలోని ఉస్మానియా, గాంధీ, కాకతీయ, నిమ్స్ దవాఖానల వైద్యులు ఆ మేరకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిమ్స్ దవాఖానలో రూ.12 కోట్లతో నిర్మించిన డీఎస్ఏ ల్యాబ్, రూ.5 కోట్లతో నిర్మించిన సీపీఆర్ అడ్వాన్స్‌డ్ హై-ఫైడ్లిటీ టెక్ ఎనేబుల్డ్

➤ మిగతా 2లో..



# రెండు కోర్సులతో గిరిజనవర్సిటీ

**2024-2025 విద్యా సంవత్సరం నుంచి బీఏ ఇంగ్లిష్, బీఏ సోషల్‌సైన్స్‌లో అడ్మిషన్లు**

**ములుగులో గిరిజనవర్సిటీ క్యాంపస్‌తోపాటు**

**హనుమకొండ వెయ్యిస్తంభాల గుడిలో**

**కల్యాణమండపం ప్రారంభించిన కిషన్‌రెడ్డి**



**ములుగు, మార్చి 8 (అక్షరం న్యూస్)** సమ్మక్క-సారక్క కేంద్రియ గిరిజన విశ్వవిద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరం నుంచి బీఏ ఇంగ్లిష్, బీఏ సోషల్‌సైన్స్ విభాగంలో రెండు కోర్సులతో తరగతులను ప్రారంభిస్తామని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జీ కిషన్‌రెడ్డి తెలిపారు. సమ్మక్క-సారక్క కేంద్రియ గిరిజన విశ్వవిద్యాలయ క్యాంపస్‌ను శుక్రవారం ఆయన ములుగు జిల్లా జాకారంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో భూమిని అప్పగించిన తర్వాత డీపీఆర్ సిద్ధం చేసి వర్సిటీ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీలో 35% సీట్లు ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల కోసం కేటాయించామని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. టూరిజం హబ్‌గా ఉన్న ములుగు జిల్లా ఎద్యుకేషన్ హబ్‌గా మారనున్నదని తెలిపారు.

➤ మిగతా 2లో..

## బీఆర్ఎస్ తప్పులను

# వెలికితీస్తాం

### కఠినంగా శిక్షిస్తాం : కొండా సురేఖ



# ధాటిగా ఎండలు.. రికార్డు బద్దలు

**ఎల్-నినో ప్రభావం.. మార్చిలోనే తీవ్రత**

**అమెరికా క్లైమేట్ ప్రెడిక్షన్ సెంటర్ వెల్లడి**

**4 డిగ్రీలు పెరిగిన గరిష్ఠ ఉష్ణోగ్రత**

**హైదరాబాద్ మార్చి 8 (అక్షరం న్యూస్):** మార్చి ప్రారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రోజువారీ కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు 4 డిగ్రీల వరకు పెరిగాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే రోజు 35 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఏపీలో పశ్చిమ, దక్షిణ రాయలసీమ ప్రాంతాలు, పశ్చిమ తెలంగాణల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. మార్చి నుంచి మే వరకు దేశంలోని చాలా ప్రాంతాల్లో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని హెచ్చరిస్తున్నది.

➤ మిగతా 2లో..



# భక్తవశంకర

ర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు కోడెమొక్కులు చెల్లించుకున్నారు. గురువారం సాయంత్రమే రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టువస్త్రాలు సమర్పించగా, అనంతరం టీటీడీ తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. మేడ్చల్ జిల్లా కీసరగుట్ట రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు శుక్రవారం ఉదయం నుంచే బారులు తీరారు. తెల్లవారు జామున 3.30 గంటలకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆలయ నిర్వాహకులు గర్భాలయంలో రుద్రాభిషేకం, యాగశాలలో రుద్ర స్వాహకార హోమం నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీజేపీ నేత ఈటల రాజేందర్ దంపతులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఏడుపాయలలో..

మెదక్ జిల్లాలో ఏడుపాయల మహాజాతరకు అంకురార్పణ జరిగింది. శివరాత్రి సందర్భంగా వనదుర్గామాత విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని బంగారు కిరీటం, ముత్యాలహారం, ఇతరత్రా ఆభరణాలతో అలంకరించారు. తెల్లవారు జామునే దుర్గాదేవికి మంగళవాయిద్యాల మధ్య అభిషేకం, సుప్రభాత సేవ నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్ దంపతులు పట్టువస్త్రాలు, ఒడిబియ్యం, తలంబ్రాలతో ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని దుర్గామాతకు సమర్పించారు. యాదగిరిక్షేత్రంలో కొండపైన అనుబంధ శివాలయంలో విశేష పూజాపర్వాలు శైవాగమ శాస్త్రరీతిలో వైభవంగా కొనసాగాయి. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరాయంగా అభిషేక పూజలు కొనసాగగా భక్తులు కుటుంబసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. నల్లమల అభయారణ్యం నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం బౌరాపూర్‌లో వెలసిన భ్రమరాంబికా మల్లికార్జున కల్యాణం అంగరంగ వైభవంగా ప్రభుత్వం నిర్వహించింది. చెంచు పూజరులే వారి సంప్రదాయ పద్ధతిలో చెంచుల ఆడపడుచుగా పిలుచుకునే భ్రమరాంబికాదేవి కల్యాణాన్ని కన్నుల పండవగా జరిపారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు.

# నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటనను కాంగ్రెస్ పార్టీ కూడా షురూ చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 39 స్థానాలకు అభ్యర్థులతో శుక్రవారం తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో భాగంగా తెలంగాణలో 17 నియోజకవర్గాలకుగాను నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, నల్లగొండ నుంచి జానారెడ్డి పెద్ద కుమారుడు రఘువీర్‌రెడ్డి, జహీరాబాద్ నుంచి మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, మహబూబాబాద్ నుంచి బలరాంనాయక్ పేర్లను ఖరారు చేసింది. వాస్తవానికి గురువారం జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశంలో తెలంగాణలోని తొమ్మిది స్థానాలకు అభ్యర్థులపై స్పష్టత వచ్చినా.. సామాజిక సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని విడతల వారీగా అభ్యర్థుల పేర్లను ప్రకటించాలని అధిష్ఠానం భావించింది. ఈ మేరకే తొలి జాబితాలో నాలుగు సీట్లలో మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో వంశీచంద్‌రెడ్డి విద్యార్థి దశ నుంచీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ప్రస్తుతం సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడి స్థాయి వరకు ఎదిగారు. ఇక రఘువీర్‌రెడ్డి కూడా విద్యార్థి దశ నుంచీ కాంగ్రెసలో ఉన్నారు. కాగా, సురేశ్ షెట్కార్ జహీరాబాద్ నుంచి గతంలోనూ ప్రాతినిధ్యం వహించారు. బలరాం నాయక్ కూడా గతంలోనూ మహబూబాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా కేంద్ర మంత్రిగానూ వ్యవహరించారు.

ఆ సీట్లు ఆగింది అందుకేనా?

తెలంగాణలోని మొత్తం 17 సీట్లకుగాను 9 స్థానాల్లో అభ్యర్థులపై సీఈసీ భేటీలో ఏకాభిప్రాయం వచ్చినా.. నాలుగు సీట్లలోనే అభ్యర్థులను ప్రకటించడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ప్రకటించిన నాలుగు సీట్లతోపాటు సికింద్రాబాద్, చేవెళ్ల, మెదక్, పెద్దపల్లి, నిజామాబాద్ సీట్లపై ఏకాభిప్రాయం వచ్చిందని, కానీ.. రెడ్డి సామాజికవర్గం వారు, ఇటీవలే పార్టీలో చేరిన వారి పేర్లు ఎక్కువగా ఉండడంతో తొలి జాబితాలో వాటిని నిలిపేసినట్లు చెబుతున్నారు. చేవెళ్ల నుంచి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పేర్లు ఖరారు కాగా, బీసీ సామాజికవర్గం నుంచి సురేశ్ షెట్కార్ (జహీరాబాద్), నీలం మధు ముదిరాజ్ (మెదక్), బొంతు రామ్మోహన్ (సికింద్రాబాద్) పేర్లు, ఎస్సీ సామాజికవర్గం నుంచి గడ్డం వంశీ (పెద్దపల్లి) పేరు ఖరారైనట్లు చెబుతున్నారు. పెండింగ్‌లో పెట్టిన ఈ సీట్లలో జీవన్‌రెడ్డి మినహా మిగిలిన వారంతా కాంగ్రెస్‌లో ఇటీవల చేరిన వారే. తొలి జాబితాలో మహిళ ఉంటే బాగుంటుందన్న ఉద్దేశంతో తొలుత సునీతా మహేందర్‌రెడ్డి పేరును ప్రకటించాలని భావించారు. ఇందుకోసం వంశీచంద్‌రెడ్డి పేరును హోల్డ్‌లో పెట్టాలన్న చర్చ అధిష్ఠానం వద్ద జరిగింది. అయితే ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వాన్ని రేవంత్‌రెడ్డి ప్రకటించి ఉండడంతో వెనక్కి తగ్గారు. ఇక మలి జాబితా మరో రెండు, మూడు రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 11న జరిగే సీఈసీ సమావేశంలో వారిని ఖరారు చేసే అవకాశాలున్నాయి. వీరిలో కరీంనగర్ నుంచి ప్రవీణ్‌రెడ్డి పేరు పరిశీలనలో ఉంది. నాగర్‌కర్నూలు నుంచి మాజీ ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వారు ఢిల్లీలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిశారు. ఈ విషయమై రేవంత్‌తో చర్చలు జరిపిన ఆమె.. సీఎం వెంటనే హైదరాబాద్ బయలుదేరి వచ్చారు.



వయనాడ్ నుంచే రాహుల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి కేరళలోని వయనాడ్ నుంచే బరిలోకి దిగనున్నారు. కేరళలో సిటింగ్ అభ్యర్థులతోనే మళ్లీ పోటీ చేయించాలని కాంగ్రెస్ ఎన్నికల కమిటీ నిర్ణయించింది. కాగా, శుక్రవారం ప్రకటించిన తొలిజాబితాలో ఛత్తీసగఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్(రాజ్‌నంద్‌గావ్), ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్(అలపుఝ), శశిథరూర్ (తిరువనంతపురం)వంటి ప్రముఖులు ఉన్నారు. మొత్తంగా ఛత్తీసగఢ్ నుంచి 5స్థానాలకు, కర్ణాటకలో 7 స్థానాలు, కేరళలో 16స్థానాలు, తెలంగాణలో నాలుగు, మేఘాలయలో రెండు, నాగాలాండ్, సిక్కిం, లక్షద్వీప్, త్రిపురల్లో ఒక్కో స్థానానికి అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీఅభ్యర్థిగా మన్నె జీవన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు మన్నె జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. జీవన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆమోదించారు. ఈ స్థానానికి బీఆర్‌ఎస్ నుంచి ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెసలో చేరి కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా ఆ స్థానం భర్తీకి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఉప ఎన్నికకు నామినేషన్ల దాఖలుకు సోమవారం(11వ తేదీ) తుది గడువు.

# రెండు కోర్సులతో గిరిజనవర్సిటీ

ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ.. యూనివర్సిటీ ఏర్పాటుకు బీఆర్‌ఎస్ పదేండ్లుగా ఎంతో కృషి చేసిందని వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, మాజీ ఎంపీ సీతారాంనాయక్, యూనివర్సిటీ ఓఎస్డీ వంశీకృష్ణారెడ్డి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ పోరిక తుకారాం పాల్గొన్నారు.

వెయ్యేండ్లు ఉండేలా కల్యాణ మండపం

వెయ్యేండ్లు ఉండేలా వేయిస్తంభాల కల్యాణ మండపాన్ని నిర్మించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కాకతీయుల కాలం నాటి వేయిస్తంభాల కల్యాణమండపాన్ని ఎంపీ పసునూరి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన పునఃప్రారంభించారు. కుటుంబసమేతంగా రుద్రేశ్వరునికి ప్రత్యేకపూజలు చేసి, శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వేయిస్తంభాల గుడికి యునెస్కో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కల్యాణ మండపాన్ని నిర్మించిన శిల్ప కళాకారుతో పాటు స్థపతి శివకుమార్, ఇంటాక్ కన్వీనర్ పాండురంగారావు, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, నంది విగ్రహాన్ని రూపొందించిన శిల్పులను సన్మానించారు. ఏఎస్సై ఉద్యోగులను సత్కరించారు.

ఆర్కియాలజీ అధికారులపై సీరియస్

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆర్కియాలజీ అధికారులపై సీరియస్ అయ్యారు. వేదికపై కిషన్‌రెడ్డి మాట్లాడకముందే ఆర్కియాలజీ అధికారి మల్లేశం 'ఓట్ ఆఫ్ థ్యాంక్స్' చెప్పాలని మైక్‌లో అనడంతో మంత్రితోపాటు అక్కడే ఉన్న బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో తేరుకున్న సదరు అధికారి ఎలాంటి ప్రొటోకాల్ పాటించకుండా ఇప్పుడు పసునూరి దయాకర్, ఎంపీ మాట్లాడాలని అనడంతో అక్కడున్నవారు మరోసారి సీరియస్ అయ్యారు.

సీతారాంనాయక్ ఇంటికి కిషన్‌రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం హనుమకొండలోని మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ ఇంటికి వెళ్లి బీజేపీలో చేరాలని ఆహ్వానించారు. దీనిపై సీతారాంనాయక్ స్పందిస్తూ.. కిషన్‌రెడ్డి తన ఇంటికి రావడం సంతోషంగా ఉన్నదని, త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు.

శిలాఫలకంపై మహిళా ఎంపీ పేరు మాయం

అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడే మహిళా ప్రజాప్రతినిధులకు అగౌరవం ఎదురైంది. గిరిజనవర్సిటీ క్యాంపస్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకంపై ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎంపీతోపాటు మరికొందరు మహిళా ప్రజాప్రతినిధుల పేర్లను నమోదు చేయకపోవడం విమర్శలకు దారితీసింది. దీనిపై ఎంపీ కవిత ప్రారంభోత్సవ వేదికపైనే విచారం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్‌ను అధికారులు పాటించలేదని, శిలాఫలకంపై తన పేరుతోపాటు జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీల పేర్లను నమోదుచేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

అధికారికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలలో సైతం తన ఫొటోను ముద్రించకపోవడం సరికాదని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి కల్పించుకొని యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తమకు ప్రొటోకాల్ విషయాలు తెలియవని కారణంగా పొరపాటు జరిగిందని, రెండు మూడు రోజుల్లో ప్రొటోకాల్ ప్రకారం శిలఫలకాన్ని మారుస్తామని హామీ ఇచ్చారు.

# బీజేపీతో టీడీపీ పొత్తు

## ఆరేండ్ల తరువాత జతకట్టిన బాబు

హైదరాబాద్, మార్చి 8: ఏపీ రాజకీయాలు మరో కీలక మ లుపు తీసుకుంటున్నాయి. దాదాపు ఆరేండ్ల తరువాత టీడీపీ అధినేత చంద్రబాబు బీజేపీతో ఎన్నికల పొత్తు కుదుర్చుకున్నారు. ఏపీలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయించామని తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు కే అచ్చెన్నాయు డు శు క్రవారం వెల్లడించారు. ఈ మేరకు ఢిల్లీలో మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబా టు చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చర్చలు జరిపారు. పొత్తుల్లో ఆ పార్టీలు అవగాహనకు వచ్చా యి. బీజేపీ, జనసేన పార్టీలకు 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ అంగీకరించింది. మిగతాచోట్ల టీడీపీ పోటీ చేసేలా అంగీకారం కుదిరినట్టు సమాచారం. బీజేపీ ఐదు, జనసేన మూడు సీట్ల లో పోటీ చేయనున్నట్టు తెలిసింది. అరకు, రాజమండ్రి, నరసాపురం, తిరుపతి, రాజంపేట స్థానాల్లో బీజేపీ.. అనకాపల్లి, కాకినాడ, మచిలీపట్నం సీట్లలో జనసేన పోటీచేయనున్నట్టు సమాచారం.



## హైదరాబాద్ అభివృద్ధి

# బాధ్యత నాదే

వెళ్లేవారితో కలిపి అందరికీ కారు కూడా సరిపోదు. అందుకే ఈ ప్రాంతం నుంచి మెట్రోరైలు వేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలియజేశారు. మెట్రో వల్ల పాతబస్తీ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లి రావటం సులభమవుతుందని, వచ్చే నాలుగేళ్లలో పాతబస్తీ మెట్రో రైలు విస్తరణను పూర్తి చేస్తామని, చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్‌లో అతిపెద్ద మెట్రో జంక్షన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం వెల్లడించారు. పాతబస్తీలో రోడ్ల విస్తరణకు రూ.120 కోట్లు కావాలని ఎంపీ అసదుద్దీన్ తన దృష్టికి తీసుకొస్తే.. అధికారులతో మాట్లాడి వెంటనే రూ.200 కోట్లు విడుదల చేశామని, జీవోలు కూడా వెలువరించామని తెలిపారు. మీరాలం బ్రిడ్జి కోసం నిధులు కావాలంటే మంజూరు చేశామన్నారు. చంచల్‌గూడ జైలును వేరే ప్రాంతానికి తరలించి, ప్రస్తుతం జైలు ఉన్న ప్రదేశంలో కేజీ టూ పీజీ వరకు విద్యాసంస్థల్ని నెలకొల్పుతామని రేవంత్‌రెడ్డి హామీనిచ్చారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెసదేనన్నారు. రాబోయే పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, హైదరాబాద్‌లోని గల్లీగల్లీ అభివృద్ధి బాధ్యత తనదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకోసం ఎన్ని నిధులైనా వెచ్చిస్తామని, అవసరమైతే కేంద్రాన్ని నిధులు అడుగుతామని, పాతబస్తీని ఎంఐఎంతో కలసి అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు.

11న మణుగూరుకు సీఎం

మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణానికి సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 11వ తేదీన రానున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. సీఎం పర్యటనను పురస్కరించుకుని ముత్యాలమ్మ నగర్‌లో రెండు కొత్త హెలీప్యాడ్‌లను ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన జరిపారు.

# ధాటిగా ఎండలు.. రికార్డు బద్ధలు



ముఖ్యంగా వేడి తీవ్రత గత ఏడాది కంటే ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేస్తున్నది. మార్చి నుంచి మే వరకు జమ్మూకశ్మీర్, తమిళనాడు మినహా అన్ని ప్రాంతాల్లో హీట్ వేవ్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని సూచించింది. ఎల్-నినో ప్రభావంతో ఈ సారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ చెబుతున్నది. దీని ప్రభావం నిరుడు జూలై నుంచి కొనసాగుతుండగా, వర్షాకాలంలో కరువు వచ్చింది. 2023 ఆగస్టులో వందేండ్లలో ఎప్పుడూ చూడని పరిస్థితి నెలకొన్నది. గత జనవరిలోనూ వర్షాలు పడలేదు సరి కదా శీతాకాలంలో దేశంలోని పలు రాష్ట్రాలు చలితో వణికిపోయాయి. ఏప్రిల్ నాటికి ఎల్-నినో ప్రభావం ముగియనున్నదని అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్పియరిక్ అడ్మినిస్ట్రేషన్ ట్క్లైమేట్ ప్రిడిక్షన్ సెంటర్ (ఏఎన్‌వోఏఏసీపీసీ) తెలిపింది.

## వైద్యసేవల్లో రాష్ట్రానికి

# ప్రపంచస్థాయి గుర్తింపు

క్రిటికల్ కేర్ సిమ్యులేషన్ సిల్ లాబ్‌లను శుక్రవారం ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినా, జెన్నిఫర్ లార్సన్-యూఎస్ కౌన్సిల్ జనరల్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిమ్స్ దవాఖానకు బ్రాండ్ ఇమేజ్ ఉన్నదని, దానిని కొనసాగేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే 20 ఏండ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్య, వైద్య రంగాలు మరింత అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యాచరణను రూపొందిస్తున్నట్టు తెలిపారు. అంతకు ముందు మంత్రి నిమ్స్ దవాఖానలోని అన్ని ప్రధాన విభాగాల్లో మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిమ్స్‌లో 39 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 300 మంది స్టాఫ్‌నర్సులకు నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, సూపరింటెండెంట్ సత్యనారాయణ, కార్డియాలజీ విభాగదిపతి సాయిసతీశ్, కార్డియోవ్యాస్కులర్ నిపుణులు అమరేశ్, పల్మనాలజీ నిపుణులు పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ తప్పులను

# వెలికితీస్తాం

**వరంగల్ మార్చి 8 (అక్షరం న్యూస్):**
పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ ఉద్యోగులను పట్టించుకోలేదని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించిన ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా.. ముందుగా ఎంజీఎం మహిళా సిబ్బంది అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు అందరూ ప్రభుత్వం గెలుపుకు కారణం అయినందుకు మీరందరికి చెప్పినట్లుగానే ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

అదేవిధంగా మీరు నర్సింగ్ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకుని పేషంట్లకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ఎంజీఎంకి వచ్చిన ప్రతి పేషెంట్ కి మీ వంతు సేవ తప్పనిసరి అవసరం ఉంటుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. అదేవిధంగా కొంతమందికి నెలల జీతం ఆగిపోవడంతో అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ ఉద్యోగులను కూడా పట్టించుకోలేదని దుయ్యబట్టారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వరంగల్ జైలును కూలగొట్టి మల్టీ స్పెషాలిటీ కడతామని చాలా డబ్బు వృధా చేశారని మండిపడ్డారు. తద్వారా ప్రజలకు ఉద్యోగులకు ఎలాంటి మేలు జరగలేదని.. ఎవరైనా సరే ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు ఎన్నో ఉన్నాయి అవి కూడా త్వరలోనే బయటకు తీస్తామన్నారు. ఎంజీఎం ఆసుపత్రిని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# ' మహిళలను 365 రోజులు గౌరవించాలి "

**30వ వార్డు కౌన్సిలర్ సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన చైర్ పర్సన్: కాపు సీతాలక్ష్మి**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.08/ అక్షరం న్యూస్**

మహిళలను 365 రోజులు గౌరవించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య ఆధ్వర్యంలో వార్డులో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం మహిళలను గౌరవించడం ఆనవాయితీగా వస్తుందని, 365 రోజులు మహిళని గౌరవించాల్సిన అవసరం ఉన్నదనిజ్ మహిళా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి మహిళను గౌరవించాలని వారన్నారు, చెల్లిగా ,అక్కగా, తల్లిగా ,భార్యగా, కూతురిగా జీవితంలో ఎన్నో పాత్రలు పోషించేది ఒక మహిళ మాత్రమేనని ,అటువంటి మహిళను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉన్నదని వారు అన్నారు. 30 వ వార్డు కౌన్సిలర్ సమైక్య మాట్లాడుతూ మా వార్డులో ప్రధమ పౌరురాలు సీతాలక్ష్మి ని ఆహ్వానించి వారిని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఆశ వర్కర్లను అంగన్వాడీలను ఆర్పి లను వారి చేతుల మీదుగా సన్మానించడం మర్చిపోలేని అనుభూతిఅని వారన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎం, ఆర్పి ,అంగన్వాడి ,శానిటేషన్ వర్కర్స్, ఆశ వర్కర్లను శాలువాలతో ఘనంగా సన్మానించిన చైర్పర్సన్ మరియు కౌన్సిలర్ దంపతులు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రూప, భవాని, ఆర్పీ శారద, ఆశవర్కర్ భాగ్య, వార్డ్ ఏఎన్ఎం, మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్స్ నర్సమ్మ, కుమారమ్మ వార్డ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వెలుగు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం/తల్లాడ మార్చి 8 (అక్షరంన్యూస్**

శ్రీ లక్ష్మీ మండల సమైక్య ఐకెపివెలుగు ఆఫీసులో ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలు, మెహిందీ, పాటల పోటీలు. ఆటల పోటీలు ఆటపాటలతో విన్నర్లకి బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం ఏపీఎం మాట్లాడుతూ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదనీ, గమనం లేదు. సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదన్నారు. అలాగే లీగల్ సెల్ అథారిటీ పారా లీగల్ వాలంటరీ గొల్లమందలఉ పద్మాను కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించుకొని పద్మ కౌన్సిలింగ్ ద్వారా ఎన్నో కుటుంబాలు కలిపిన ఘనత పద్మాదే అందుకు ఈ మహిళా దినోత్సవ సందర్భంగా పద్మాని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీసీలు అకౌంటెంట్ స్వాతి, నరసింహ రావు, నిర్మలా, సుభద్ర, భద్రమ్మ, నాగమణి, అధ్యక్షురాలు తేరేజరమ్మ పాల్గొన్నారు.



## చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళా సిబ్బందిని సత్కరించిన ఎస్సై జి. ప్రవీణ్ కుమార్**



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చ్.08/ అక్షరం న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చుంచుపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ స్వాతిని చుంచుపల్లి ఎస్సై జి. ప్రవీణ్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి మహిళ ఆర్థికంగా బలపడి, సమాజంలో గౌరవంగా బ్రతకాలన్నారు. మహిళలందరి ముఖంలో చిరునవ్వు ఉండే విధంగా మహిళా సాధికారత కోసం అహర్నిశలు కష్టపడదామని, మహిళలు అన్నీ రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో చుంచుపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుకబట్టిలో శివరాత్రి వేడుకలు నిర్వహణ



**మద్నూర్ / మార్చ్ 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)**

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఎమ్మేవార్ గోవింద్ ఇటుక బట్టిలో శుక్రవారం రోజున శివ రాత్రి ఉత్సాహాలు నిర్వహించడం జరిగింది . మహారాష్ట్ర లోని కందార్ పుల్వార్ గ్రామ మహరాజ్ ప్రతి ఏటా బిచ్కుంద శివరాత్రి ఉత్సాహాలకు పాదయాత్ర ద్వారా చేరుకోవడం జరుగుతుంది . ఎమ్మేవార్ గోవింద్ గత 12 సంవత్సరాల నుండి పాదయాత్ర ద్వారా వెళ్లే భక్తులకు ఇటుక బట్టిలో పూజలు నిర్వహించి భక్తులకు శివరాత్రి అల్పాహారం అందించి ఆశీర్వాదాలు పొందటం జరుగుతుంది . ఎమ్మేవార్ గోవింద్ - అనురాధ , ఎమ్మేవార్ గోపాల్ - సవిత కుటుంబీకులు శివరాత్రి రోజున ఇటుక బట్టీలో మహరాజ్ బస్వరాజ్ యొక్క ఆశీర్వాదాలు తీసుకోవడం జరుగుతుంది . ఇటుక బట్టిలో శివరాత్రి ఉత్సాహాల సందర్భంగా మహరాజ్ శివరాత్రి యొక్క విశిష్టత తదితర అంశాలను భక్తులకు తెలియజేసి దైవ భక్తి చాటుకొనే విధంగా కీర్తనలు , భజనలు , భక్తి ప్రసంగాలు తెలియజేయడం జరుగుతుంది . ఇటుక బట్టిలో పని చేసే కార్మికులకు అల్పాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, గ్రామస్తులు , ఇటుక బట్టి కార్మికులు , భక్తులు, మాజీ ఉప సర్పంచ్ మోహన్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, బీమ్ రావు పటేల్, మాజీ సూసైటీ డైరెక్టర్ విజయ్, జూబ్రే సురేష్, జూబ్రే సంజు, పెద్ద గంగారాం మారేపల్లి, గంగాధర్, అంజప్ప స్వామి, దశరథ్, సిఆర్పీ గంగారాం, మాజీ ఎంపీటీసి సుజాత మాధవ్ రావ్ కొలె, మాజీ సర్పంచ్ నిజమోద్దీన్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించిన కొత్వాల

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.08/ అక్షరం న్యూస్**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాల్వంచలోని పలు దేవాలయాల్లో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం పాల్వంచ పట్టణం పరిధిలోని పెద్దమ్మగుడి , చింతల చెర్వు కట్ట వద్ద గల శ్రీ ఆత్మలింగేశ్వరాలయంలో, గట్టాయిగూడెంలోని అభయాంజనేయస్వామి దేవాలయం శివాలయంలో, శ్రీనివాస కాలనీ గుట్ట వద్ద గల శివాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో గల శివాలయంలో కొత్వాల పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు కొత్వాలకు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ జడ్పిటిసి బరిపాటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పెద్దమ్మతల్లి గుడి డైరెక్టర్ ఎస్వీఆర్కే ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, తౌడోజు బ్రహ్మచారి, దొంతోజు కామచారి తదితరులు పాల్గొన్నారు.



# మహిళ హక్కులు సాధికారత సాధించడమే నిజమైన మహిళా దినోత్సవం.

## ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం మహిళ హక్కులను కాలరాస్తూ వారి శ్రమకు తగ్గ గుర్తింపును ఇవ్వటంలో పూర్తిగా విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం రోజు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఐద్వా కార్యాలయంలో ఐద్వా పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి మహేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సుకు వారు ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాడు 12 నుండి 16 గంటల పని దినాలు నుండి ఎనిమిది గంటల పని దినం సాధించుకునే క్రమంలో మహిళలు చేసే అలుపెరుగని పోరాటనికి చిహ్నమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని గుర్తు చేశారు.దేశం వ్యాప్తం గా 10 సంవత్సర కాలంలో మహిళలపై పిల్లలపై దాడులు అత్యాచారాలు బాగా పెరిగాయి అన్నారు. కొన్ని సంవత్సరాల కిందట ఎనిమిది గంటల పని విధానానికై సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళలకు ఓటు హక్కు కల్పించాలని తదితర డిమాండ్ల హక్కుల సాధనకై సాగిన ఉద్యమమే మహిళా దినోత్సవం అని గుర్తు చేశారు.కానీ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా మతం పేరుతో మతోన్మాద చర్యలు చేపడుతుంది. మహిళలకు వివాహ వయసు పెంచడంతో పాటు మతోన్మాద కార్పొరేట్ శుక్తులకు ప్రయోజనాలు కల్పిస్తూ వారి కోసమే వారి స్వలాభం కోసం పనిచేయడమే అజెండాగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు ఉపాధి కల్పన, ప్రసూతి ప్రయోజనాలు, అసెంబ్లీ పార్లమెంట్ చట్టసభల్లో ఇప్పటి వరకు 33 శాతం రిజర్వేషన్ ఎందుకు కల్పించలేదు సమాధానం చెప్పాలన్నారు. ఈరోజు మహిళలు చదువుకోవడం, ఉద్యోగాలు చేయడం నేల నుండి నింగిలోకి వెళ్లడం క్రీడలలో దేశానికి గౌరవ పథకాలు తేవడం వంటి ప్రయోజనాలు అన్ని కూడా ఆనాటి నుండి ఈనాటి వరకు కూడా ఎంతో మంది మహిళలు మహిళా సంఘాల పోరాటాల ద్వారానే సాధించుకోగలిగామని వారు గుర్తు చేశారు. కాబట్టి అటువంటి గొప్ప ఉద్యమస్ఫూర్తితో మనం గత సంవత్సర కాలంగా చేస్తున్న ఇంటి జాగ కోసం పోరాటం అదే విధంగా మౌలిక సదుపాయాల కోసం ఉద్యమాలు మహిళ దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని నిర్వహించాలని అదే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలను మార్చే క్రమంలో మహిళా హక్కులను కాలరాస్తూ వారి పైన దాడులను అరికట్టే విధంగా మరియు వారికి కట్టుబాట్లు మతం పేరుతో జరిగే వివక్షతను నిర్మూలించడానికి అంతర్జాతీయ మహిళా ఉద్యమ స్ఫూర్తితో మనం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా





వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మహిళ సమన్వయ కమిటీ కన్వీనర్ జ్యోతి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాగర్, ఐద్వా జిల్లా కమిటీ నాయకురాలు పైమద, రమణ, సభ్యులు భాగ్య, బావని శ్రీను అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పదవి ఉన్న లేకున్నా అందరికి అందుబాటులో ఉంటా : చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**మహిళా దినోత్సవం సందర్భంగా చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని సన్మానించిన 14నెం మస్జిద్ కమిటీ**




**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /మార్చ్.08/ అక్షరం న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామవరం లోని 14నెంబర్ వద్దగల మాదినా మస్జిద్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులందరు కొత్తగూడెం మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ని ఘనంగా సన్మానించి సత్కరించారు. రామవరం లో మున్సిపల్ చైర్ పర్సన్ కృషితో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, రామవరం ఈద్గా మరియు ఖబ్రస్థాన్ లకు ప్రభుత్వ నిధిని మంజూరు చేయించిన ఘనత కాపు సీతాలక్ష్మి కె దక్కుతుందని మస్జీద్ సదర్ ఉస్మాన్ పాషా కొనియాడారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రామవరం ముస్లిం సోదరులు అందరూ నా తోబుట్టువులని, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు కావలసిన అన్ని సదుపాయాల కోసం నేను అహర్నిశలు కష్టపడతానని, పదవులు శాశ్వితం కాదని, పదవి ఉన్న లేకున్నా అందరికి అందుబాటులో ఉంటూ అందరికి సహాయ సహకారాలు అందిస్తానని, రామవరం లోని నాలుగు మస్జిదులకు ప్రభుత్వం తరుపున కేటాయించబడిన అభివృద్ధి నిధులకు సంబందిచి పనులన్నీ త్వరితగతిన అయ్యే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసద్, అంకుష్,యాకుబ్ పాషా, అలీమ్, హుస్సేన్, గౌస్, మొహమ్మద్, ఇక్బల్, సర్వర్, అహ్మద్ పాషా, మహమూద్ అలీ,ఖాజా, మక్బుల్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శివాలయంలో మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు ప్రత్యేక పూజలు

మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 8/అక్షరం న్యూస్:-మహాశివరాత్రి సందర్భంగా కేసముద్రం మండలం దన్నసరి గ్రామ శివారులోని గుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామికి మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు శుక్రవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డిలు మర్రి నారాయణరావును శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం కాట్రపల్లి గ్రామంలోని శివ కోటేశ్వర ఆలయంలో మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివ కోటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు మర్రి నారాయణరావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో వేం సంపత్ రెడ్డి,ధారావత్ రవీందర్,భరత్,ప్రశాంత్, ఎదర బోయిన సూరయ్య,జల్లే రవీందర్ పాల్గొన్నారు...



## స్నానాల లక్ష్మీపురంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు



**ఖమ్మం/ వైరా మార్చి 8 (అక్షరంన్యూస్)**

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. నందిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర ఉత్సవాలను పుణ్య స్థానాలు జరిగే ప్రాంతాన్ని సందర్శించారు. జాతర్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలక్కుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రపంచవ్యాప్త తెలుగు ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం శివుని అనుగ్రహంతో ఎంతో అభివృద్ధి జరగాలనీ కోరారు. మహాశివరాత్రి రోజు శివుని పూజించటం ఎంతో శుభప్రదం... ప్రతి ఒక్కరూ భక్తి భావంతో పూజించి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, లింగాల కమల్ రాజు ,కొండబాల కోటేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, ఖమ్మం ఆర్డీఓ గణేష్, వైరా ఏసీపీ రెహమాన్, సీఐ ఎన్. సాగర్, ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజు, తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డా పుల్లయ్య, కాంగ్రెస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు (బుజ్జి), ఎదునూరి సీతారాములు, మల్లు రామకృష్ణ, ఎంపీఓ జోష్ణ దేవి చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ గౌరీ శంకర్ , ఆలయ ఈవో హరిచంద్ర శేఖర్ గ్రామ కార్యదర్శి ఆర్. భారతి, పాల్గొన్నారు.



# ఖమ్మం పార్లమెంటులో కమల వికాసం ఖాయం..

## తాండ్ర వినోదరావు భాజపా రాష్ట్ర నాయకులు





**ఖమ్మం/ తల్లాడ మార్చి 8 (అక్షరంన్యూస్)**

రానున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో బిజెపి మండల స్థాయి సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన అన్నారుగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపారాష్ట్ర నాయకులు ఖమ్మం బిజెపిఎంపీ ఆశావక అభ్యర్ధి తాండ్ర వినోద్ రావు పాల్గొనిఆయన మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ భారత దేశంలో దాదాపు 400 స్థానాలు గెలుస్తుందని ఆయన అన్నారు. వీటిలోనే ఖమ్మం కూడా ఉంటుందని అన్నారు ఖమ్మంలో కమల వికాసం జరగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు స్వాతంత్రానంతరం ఏలిన కాంగ్రెస్ వారు ఈ దేశానికి చేయనటువంటి ఎన్నో సేవలను ప్రధాని ఈ 10 సంవత్సరాల కాలంలో చేశారని అన్నారు ఎన్నో ఏండ్లుగా ఉగ్రవాద చర్యలతో అట్టుడికి పోతున్న కాశ్మీర్ ను శాంతియుతంగా చేసి 370 ఆర్టికల్ రద్దు చేసిన ఘనుడు మన మోడీ ఏ అని అన్నారు అట్లాగే ఐదు దశాబ్దాలకు కాలం నుంచి అయోధ్య రామ జన్మభూమి వివాదాన్ని పరిష్కరించి జనవరి 22వ తేదీన అయోధ్యలోబాలక్రాం ఆలయాన్ని ప్రారంభించి ఈ భారతజాతికి హైందవ జాతికి అందించిన ఘనుడు మన మోదీయే అని తెలిపారు పాలనలో అవినీతి లేకుండా పేద ప్రజలే లక్ష్యంగా పనిచేస్తూ పేదల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి ఆ పథకాలను పేదల వద్దకు చేర్చిన ఘనుడు మన మోడీయే అని అన్నారు అహర్నిశలు దేశాభివృద్ధి కోసం పాటుపడుతూ ప్రపంచంలోనే భారత్ అగ్రగామి దేశంగా తీసుకుపోయే పోయేందుకు మన ప్రధాని చేస్తున్న కృషి అమోఘమని తెలిపారు నవభారతం నిర్మాణమే వారి దుడసంకల్పమని భారత ప్రధాని కలలు గన్న నవభారత నిర్మాణానికి మన అందరి మద్దతు అవసరమని తెలిపారు ఇలాంటి ప్రధానమంత్రి మోడీ సారధ్యంలోని భాజపాలో పని చేయటం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు ప్రజాసేవ చేయడమే నా దృఢ సంకల్పం అని తెలిపారు కాబట్టి రాబోయే రోజుల్లో జరిగే దేశవ్యాప్త ఎన్నికలలో నిష్ణాతులైనటువంటి ప్రపంచ అగ్రగామినేత అయినటువంటి మన ప్రధాని నరేంద్ర మోడీని మరొకసారి భారత యవనికపై గెలిపించాలని అందుకోసం మన అందరి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ బాలాజీ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, మండల కార్యదర్శి రాయల రమేష్, మండల యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, నాయకులు వాడవల్లి నాగేశ్వరరావు, సుధాకర్, హరీష్, రామారావు, పాల్గొన్నారు.

## ఈశ్వరా...పరమేశ్వరా...

తీర్థాల సంగమేశ్వరుడు, కూసుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు .నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు..





**ఖమ్మం/ తల్లాడ మార్చి 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మంరూరల్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయం, కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని, సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు ఉన్నారు.

# నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణీ పుణ్యకార్యం..






## డాక్టర్ రాజశేఖర్ గౌడ్.

**ఖమ్మం /తల్లాడ మార్చి 8 (అక్షరంన్యూస్)**

పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షల అనంతరం పండుగ పర్వదినోత్సవాన్ని నిర్వహించు కోవడానికి పేదలకు రంజాన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఎంతో పుణ్యకార్యమని, ఇటువంటి మంచి కార్యక్రమంలో తన చేతులమీదుగా వీటిని అందజేసే అవకాశాన్ని కల్పించడం ఎంతో సంతోషకరంగా ఉందని, తనజన్మధన్యమైనట్లు భావిస్తున్నానని ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్పి కాలనీలో గల మక్కా మసీద్ లో మర్కజుల్ దావత్ ఇర్షాద్ ప్లే శ్ గ్రోవ్ డాట్ లండన్ , అవామె వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు నాలుగువేల రూపాయల ఖరీదు చేసి రంజాన్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనజీవితంలో తొలిసారిగా ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.. కార్యక్రమ నిర్వాహకులు హాఫిజ్ జవ్వాద్ అహ్మద్ తనను ఈకార్యక్రమానికి ఆహ్వానించటం తన అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. వచ్చే రంజాన్ సమయానికి తాను స్వయంగా తనఖర్చులతో రంజాన్ కిట్స్ ను పంపిణీ చేస్తానని పేర్కొన్నారు. ఓవైపు మహిళా దినోత్సవం ఇంకోవైపు మహాశివరాత్రితో పాటు శుక్రవారం రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా ఉందన్నారు. అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ బాధ్యులు హాఫీజ్ జవ్వాద్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదేవిధంగా పేదలకు, వారు కూడా రంజాన్ ఆచరించేటట్టు అందజేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అలీ ఖాన్ , మక్కా మజ్జిద్ ఇమామే ఖతిబ్ హాఫిజ్ సలీం , డాక్టర్.

వంశీ , సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ షఫి, టి.యు.డబ్ల్యూ.జె. టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జానీపాషా, కృష్ణవాసు, కే.నరసింహారావు, ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసిపూజలో పాల్గొన్న డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి..





**ఖమ్మం/తల్లాడ మార్చి 8 (అక్షరంన్యూస్)**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తల్లాడ మండల నీలాద్రి ఆలయ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి శుక్రవారం నీలాద్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సందర్శించారు. ఆయన ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు మంత్రి, ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మంత్రిని, ఎమ్మెల్యేను తలపాగాతో శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారు వెంట నాయకులు ఉన్నారు.



## శివనామస్మరణతో మార్మోగిన శివ క్షేత్రాలు





**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 08 (అక్షరం న్యూస్)**

మండలంలోని ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. మండలంలోని మల్లాపూర్, పోలంపల్లి, మన్నెంపల్లి, పోరండ్ల తదితర గ్రామల్లోని శివాలయాల్లో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. మల్లాపూర్ లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. దర్శనం కోసం తెల్లవారు జామునుంచే భక్తులు దర్శనానికి తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి అఖండ భజనలు, భక్తులు ఉపవాస దీక్షలు, అభిషేకాలు, పూజలు, హెూమాలు, వ్రతాలు, జాగరణ చేశారు. ప్రతి ఇంటివద్ద భక్తి పారవశ్యం కనబడింది. భక్తులు కుటుంబసభ్యులతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి పరమశివుడికి మొక్కులు చెల్లించుకున్నారు.

## కోటేశ్వర స్వామి దర్శించుకున్న ప్రభుత్వ విప్

**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-**

మహాశివరాత్రి సందర్భంగా వెల్గటూర్ మండలం కోటిలింగాల లోని కోటేశ్వరస్వామి వార్లనుప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలి

### నర్సంపేట చేరికల కమిటీ చైర్మన్ రాణా ప్రతాప్ రెడ్డి



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/మార్చ్ 8 అక్షరం న్యూస్/**

భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన నర్సంపేట పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటి ఇంచార్జ్ డాॱఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లా రావు,నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహ రాములు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు సమయం కేటాయించి నర్సంపేట నియోజకవర్గం నుండి అత్యధిక మోజరిటి ఓట్లు పడే విధంగా ప్రణాళిక సిద్ధం చెయ్యలనీ సూచించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీనీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేసే విధంగా పని చెయ్యాలని అన్నారు.... అన్ని మతాలను మెప్పించి అయోధ్యలో రామ మందిరం నిర్మించి 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేసిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోది కి దక్కుతుందన్నారు ...ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ ,పట్టణ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, పట్టణ కౌన్సిలర్స్,బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి

**ఓదెల/పెద్దపల్లి మార్చి 08(అక్షరం న్యూస్ )**

మహాశివరాత్రి సందర్భంగా ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి సతి సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిఐ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు అనంతరం ఆలయ ఈవో బి సదయ్య సిఐ కి శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు అనంతరం సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు





# అసహనంలో బీఆర్ఎస్ నాయకులు

## కేటీఆర్ కు సమస్యలు ఇప్పుడే కనపడుతున్నాయా..?
## వంగర, ముత్తారం శివాలయాల్లో మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 08(అక్షరం న్యూస్):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు శివాలయాలను దర్శించుకున్నారు.భీమదేవరపల్లి మండలంలోని వంగర కైలాస కళ్యాణి క్షేత్రం, కాకతీయుల కాలం నాటి ముత్తారంలోని త్రికటేశ్వరాలయంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే బి ఆర్ ఎస్ నాయకులు ఓర్వలేక అసహనంతో ఉన్నారని విమర్శించారు.ఎండిన పంటలను పరిశీలించేందుకు వెళ్లిన కేటీఆర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా కాలేదని, గతంలో పరిపాలన చేసిన ముఖ్యమంత్రి కొడుకై ఉండి తెలంగాణను ఇప్పుడే చూసినట్టు నీటి సమస్యల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కలవడం పట్ల కాంగ్రెస్, బిజెపి ఒక్కటే అనడం సరికాదన్నారు. ఈ రాష్ట్రానికి ప్రధానమంత్రి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి కలిసి రాష్ట్రానికి కావలసిన అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించడం తప్పు కాదని, ముందుగా వినతులు సమర్పించి అనంతరం రాష్ట్ర అభివృద్ధి కొరకు పోరాటం చేసైనా సరే కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి,ప్రధానమంత్రి అనేవి రెండు రాజ్యాంగ బద్ధ హెూదాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్



పాలనను ఇచ్చిన హామీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్ మొదలగు హామీలను అమలు చేస్తుంటే మరో రెండు మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు చేస్తున్నామని, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని బిఆర్ఎస్ నాయకులు ఆగమాగం అవుతున్నారని అన్నారు.

## కొమ్మాల జాతర భక్తులకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి.

### పరకాల ఎమ్మెల్యే. రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :**
జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ, ఏర్పాట్లను పకడ్బందీగా చెయ్యాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మార్చి 17వ తేదీ నుండి 29 వ తేదీ వరకు వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఏర్పాట్లపై శుక్రవారం కొమ్మాల లోని దేవస్థాన సమీపంలో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఏర్పాట్లను పకడ్బందీగా చెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు.జాతరలో టాయిలెట్లు నీటి సదుపాయం మరియు వేలం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది విద్యుత్ సదుపాయం మొదలగు జాతర పనులు పారిశుధ్యం సమీక్షించడం జరిగింది.ముందుగా కొమ్మాల దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి దేవాలయ కమిటీ సభ్యులు, వేద పండితులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి తోడుకొని పోయి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మహిళ లేనిదే మానవ జీవితం పరిపూర్ణం కాదు

### మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చ్.08/ అక్షరం న్యూస్**
సృష్టికి మూలం స్త్రీ ,స్త్రీ లేకుండా మనలో ఎవరు లేరని ,అలాంటి స్త్రీని మనమంతా గౌరవించాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా అన్నారు. కొత్తగూడెం పట్టణ స్థానిక రామవరం సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పర్వీన్ సుల్తాన మాట్లాడుతూ, మహిళ లేకుండా మానవ జీవితం పరిపూర్ణం కాదని, మనిషి జీవితంలో తల్లిగా, తనయగా, ఇల్లాలిగా, చెల్లిగా ఆమె పాత్ర ఎంతో కీలకమని, అలాంటి స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో తమ ప్రతిభతో భారతదేశ కీర్తి ప్రతిష్టలు వ్యాపింపజేసిన మహిళల వేషధారణతో విద్యార్థులు చూడముచ్చటగా కనిపించారు. స్త్రీ ఔన్నత్యాన్ని చాటుతూ వారు చేసిన ప్రసంగాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీచర్స్ ప్రీతి ఫ్లోరేన్స్, అనితా, కృష్ణ కుమారి, షిరీషా, సల్మా, సరస్వతి, నసీమా, విద్యార్థులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

**వరంగల్ జిల్లా /ఏం జె ఏం /అక్షరం న్యూస్ /**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పబ్లిక్ హెల్త్ %డ% మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్. ఐ. ఎన్. టి యూ సి. MGM వాళ్లు అకాడమిక్ హాల్ నందు ఏర్పాటు చేసిన కాసర్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమని తో పాల్గొన్నారు.అనంతరం హెల్త్ వర్కర్స్ నాయిని రాజేందర్ రెడ్డి సతీమని నీలిమా రెడ్డి ని శాలువా మరియు పుష్పగుచ్ఛం తో సన్మానించారు. కార్యక్రమం లో భాగంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ నాగలింగేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కోలేటి దామోదర్



**పెద్దపల్లి రూరల్ మార్చి 8 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో వారు కట్టించిన శ్రీ నాగలింగేశ్వర ఆలయం లో మహాశివరాత్రి ని పురస్కరించుకుని మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్ కుటుంబ సభ్యులతో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు,గుడి ప్రధాన అర్చకులు వారిని ఆశీర్వదించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాకి తరలివచ్చి శివుడుని దర్శించుకుంటున్నారు. హర హర మహాదేవ... శంభో శంకరా అంటూ ఆ దేవదేవుడిని మనస్సులో నింపుకుంటున్నారు. బిఆర్ఎస్ నాయకులు పడాల స్వామి గౌడ్ గుడి ప్రాంగణంలో నిత్యాన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలేటి శ్రీనివాస్, భూ దాతలు పోతురాజుల భూమయ్య, లక్ష్మయ్య, తాత్కాలిక చైర్మన్ గుమ్మడి విజయ్, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత నేటి మహిళా మణులకు స్ఫూర్తిదాయకం

### సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత ను సన్మానించిన సామాజిక సేవకురాలు : షేహనాజ్



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చ్.08/ అక్షరం న్యూస్**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరిఫా, రోష్ని వృద్ధాశ్రమం నిర్వాహకుల ఆధ్వర్యంలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి.సుజాత ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అరిఫా ,రోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు షేక్ షహనాజ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలదే పైచేయి కావాలని, వైద్యో నారాయణో హరి"ప్రత్యక్ష దేవుళ్ళు గా ప్రజలు భావించే వైద్య వృత్తిని చేపట్టిన డాక్టర్ సుజాత సింగరేణి హాస్పిటల్ లో అనస్తీషియన్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించి ,నేడు సింగరేణి మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా కత్తి మీద సాము లాంటి బాధ్యతలు నిర్వహిస్తూ సింగరేణి వైద్యశాలల్లో మెరుగైన వైద్యానికి చర్యలు చేపడుతూనే, పని ఒత్తిడిలో సైతం అందర్నీ నవ్వుతూ పలకరించే డాక్టర్ సుజాత ఎంతో మంది నారీ మణులకు ప్రత్యేకించి తమలాంటి వర్ధమాన స్వచ్ఛంద సేవా నిర్వహకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సయ్యద్ జమీలా బేగం, మచ్చ కళ్యాణి, కాటబోయిన మానస పాల్గొన్నారు.

## వెంకటాపుర్ లో నేడుఎడ్లబండ్ల పోటీలు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–**
మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ స్వయం భూ కట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారికి ఆలయ అర్చకులు దీపక్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఉత్సవాల్లో శనివారం దేవస్థాన ఆవరణలో ఎడ్లబండి పోటీలను నిర్వహించనున్నారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి పావుతులం బంగారం,ద్వితీయ బహుమతి 10 తులాల వెండి,తృతీయ బహుమతి 8 తులాల వెండిని అందజేస్తారు.ఈ ఎడ్ల బండి పోటీలను చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వచ్చి తిలకిస్తారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం వినియోగదారులు సహకరించాలి

**పెద్దపల్లి టౌన్ మార్చి 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలంలో నేడు శనివారం రోజునరంగంపల్లి పెద్దపల్లి టౌన్ గుండమ్మకట్ట33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా పెద్దపల్లి రంగంపల్లీచందపల్లి నిట్టుర్ నిమ్మనపల్లి పెద్దబొంకుర్పెద్దకల్వలలొ సమయము ఉదయం 09:00నుండి మధ్యాహ్నం 01:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని తెలిపారు విద్యుత్ శాఖ సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం సత్తనారాయణ

## మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న డాక్టర్. అనితా రెడ్డి



**వరంగల్ జిల్లా /ఏం జి మ్ /అక్షరం న్యూస్ :**
ఎం. జి. ఎమ్ హస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన మినిస్టర్ కొండా సురేఖ,ఎం.ఎల్ ,ఏ నాయిని రాజేందర్ రెడ్డి, డాక్టర్ అనితా రెడ్డి ( నేను) ,ఎం.జిఎమ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ,పిల్లి సాంబశివరావు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు విభిన్న రంగాలలో ప్రతిభ చూపిన మహిళలను ,మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు అందులో ఉత్తమ సామాజిక సేవకురాలిగా నన్ను గుర్తించి సన్మానించడం జరిగింది, అతిధిగా మరియు సన్మానగ్రహితగా ఒకే వేదిక పంచుకోవడం గర్వంగాను సంతోషంగాను ఉంది, ఇదే కదా మహిళా సాధికారికత తదితరులు పాలున్నారు.

## అధికారులు ఏర్పాట్ల వైఫల్యం-భక్తులకు తప్పని ట్రాఫిక్ తిప్పలు

### కోటిలింగాలకు పోటెత్తిన భక్తులు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–**
మహాశివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకుని వెల్గటూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పార్వతికోటేశ్వరస్వామి ఆలయానికిభక్తులుపోటెత్తారు.ఉదయం నుంచే వేలాది మంది భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, కోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తునభక్తులు బారులు తీరారు. కోటిలింగాలలో నిండు కుండల నీరు ఉండటం, గోదావరి స్నానానికి అనువైన ప్రదేశం కావడం,మరియు శైవ క్షేత్రం కావడంతో భక్తులు పోటెత్తారు.సుదూర ప్రాంతాలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.ఆలయం మొత్తం శివణమస్మరనతో మారుమ్రోగింది.ప్రతి ఏటా శివరాత్రికి ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్న అధికారులు ప్రత్యేక చర్యలు తిసుకోలేకపోవడంతో మళ్ళీ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య ఏర్పడి సుమారు రెండు గంటలకు పైగా భక్తులు ట్రాఫిక్ లో చిక్కుకున్నారు.మరోవైపు ప్రతి ఏటా శివరాత్రికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెపుతున్న నామమాత్రంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తులు వాపోతున్నారు. మరోవైపు పార్కింగ్ కు డబ్బులు వసూలు చేస్తున్న నేపథ్యంలో భక్తులు అక్కడికి వెళ్లకుండా రోడ్డుకు ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తిన. ట్రాఫిక్ పై సరైన ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం అయ్యారనే చెప్పవచ్చు. ముక్యంగా ట్రాఫిక్ లో చిక్కుకున్న భక్తులు పొలాల గట్లపైనుండి గోదావరి వెళ్లారు.అటు కోటిలింగాలకు స్వాగతం చెప్పే అలంకరణ చేసే పనే మర్చిపోయారు. శివరాత్రి వస్తుందంటే చాలు ఆ మూడు రోజులు అధికారులు హడావుడిగా ఏర్పాట్లు చేయడం తప్ప మళ్ళీ యధావిధిగా సమస్యలు తలెత్తుతున్నాయి,శివరాత్రి ఒక్కరోజు పార్కింగ్ పన్ను వసూలు చేయకపోతే బాగుండు అని, వచ్చే శివరాత్రి వరకు అయినా అధికారులు స్పందించి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు .

## మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువు




**ఖమ్మం/తల్లాడ మార్చి 8 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ జరిగింది ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు గుడ్ల పుల్లమ్మ మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినం దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా మహిళలోకం ఉద్యమించిన రోజు అమెరికా న్యూయార్క్ లో పరిశ్రమలో పనిచేసే మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాడి హక్కులు సాధించుకునే రోజు దేశంలో మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది మన పూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి హతమార్చిన సంఘటనలు ఎన్నో జరిగాయి గాంధీజీ చెప్పినట్టు అర్ధరాత్రి మహిళలు రోడ్డుమీద నడిచిన రోజే నిజమైన స్వతంత్రం అని చెప్పారు కానీ ఈనాడు మోడీ పాలనలో పట్టపగలు రోడ్డు మీద మహిళలు నడిచే పరిస్థితి లేదు. సమాన పనికి సమాన వేతనం లేకపోవడం 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తానన్న ప్రభుత్వాలు ఆ మాటలు నీటిమట్టలుగా మిగిల్చారు సమాజంలో సగభాగం అయిన మహిళలు హక్కుల కోసం సమానత్వ సాధన కోసం వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి మనువాద మతోన్మాదాన్ని మరింతగా బలోపేతం చేస్తున్న మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా మహిళా లోకం ఐక్యత ఉద్యమాలు చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో చాపల మడుగు రావేలు తిరుపమ్మ సీతమ్మ నానమ్మ బసవమ్మ పార్టీ నాయకులు ఎస్కె లాల్మియా వెంకటేశ్వర్లు జానీ వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 8/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మంచిరేవుల, అత్తాపూర్, కిస్మత్పూర్ లో శివరాత్రి సందర్భంగా పరమశివుడి ప్రత్యేక పూజ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలకంఠుడు అయిన ఆ పరమేశ్వరుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలన్నారు. శివుడు మహా తపస్వి, లోక క్షేమం కోసం చేసే తపస్సు అది, ఏ మంచి పని అయిన దీక్ష తో ఓ తపస్సులా ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు వారిని సన్మానించారు.



# తీర్థాల జాతరకు పోటెత్తిన భక్తజనం

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 8 అక్షరం న్యూస్ :/**

ఓం నమః శివాయ.. హర హర మహాదేవ.. శంభో శంకర అంటూ తీర్థాల ప్రాంగణం శివనామస్మరణతో మారు మోగింది. మండలంలోని తీర్థాల గలసంగమేశ్వరుడి జాతరకు గురువారం అర్ధరాత్రి ఆలయ అర్చకులు అభిషేకాలు జరిపి జాతరను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి వ్యక్తిగత నాయకులు రాఘవరావు రూరల్ తహసీల్దారు రాంప్రసాద్ ఎలక్షన్ డ్యూటీ రవీందర్ శివయ్యకు అభిషేకం జరిపి జాతరను అధికారికంగా ప్రారంభించారు.

పోటెత్తిన భక్తజనం.

తీర్థాల సంగమేశ్వరుడి జాతరకు ఉదయం నుంచి భక్తులు తాకిడి అధికంగా ఉంది. శివుని దర్శించుకునేందుకుగాను ఖమ్మం పాటు చుట్టుపక్కల జిల్లాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో వచ్చారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం కొంత మందకొడిగా సాగిన 12 గంటల నుంచి భక్తుల తాకిడి విపరీతంగా పెరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

పోలీసుల ప్లాన్ సక్సెస్:

గత సంవత్సరం జాతరలో ట్రాఫిక్ వలన ఇబ్బందులు పడిన దృష్ట్యా ఈసారి జాతరలో ఈసారి జాతరలో అటువంటి ఇబ్బందులు భక్తులు పడొద్దని రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి సిఐ రాజిరెడ్డిలు పక్క ప్రణాళికతో జాతరలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నుండి కామంచికల్ మీదుగా బస్సులు కార్లు ఆటోలు జాతర వరకు మళ్ళించారు. పల్లెగూడెం నుంచి జాతర వరకు కేవలం టూవీలర్లు కార్లు వచ్చే విధంగా ప్లాన్ చేయడంతో భక్తులు శివయ్య దర్శించుకోవడం సులభమైనది. ఆలయంలో భక్తులకు ఎటువంటి వీఐపీ పాసులు ఇవ్వకపోవడంతో దర్శనం సులభతరమైంది. మున్నేరు ఒడ్డున భక్తుల పుణ్య స్థానాలు ఆచరించి శివుని దర్శించుకున్నారు. ఈసారి మహిళలు ఏర్పాటు చేసిన తాత్కాలికి బాత్ రూమ్ వల్ల ఇబ్బందులు తప్పాయి అక్కడే తాత్కాలిక గుడారాల ఏర్పాటు చేసుకొని పితృదేవతలకు పిండ ప్రధానం వంటి కార్యక్రమాలతో మొక్కులు చెల్లించుకున్నారు.



శివయ్యను దర్శించుకున్న ప్రముఖులు.

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున మంచి జిల్లాకు చెందిన ప్రముఖులు శివుడికి అభిషేకాలు జరిపారు. శుక్రవారం ఉదయాన్నే మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి దంపతులు మాజీ ఎమ్మెల్సీ లు బాలసాని లక్ష్మీనారాయణ పోట్ల నాగేశ్వరరావు శివయ్యను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాగా వీరికి ఆలయ ఈవో శేషయ్య స్థానిక నాయకులు బోడ వెంకన్న కొప్పుల చంద్రశేఖర్ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులు





**ఓదెల/ పెద్దపల్లి మార్చి08(అక్షరం న్యూస్)**

మహా శివరాత్రి సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజన అదేవిధంగా కుమారుడు ప్రస్తుతం ఎంపీ బరిలో ఉన్న గడ్డం వంశీకృష్ణతో కలిసి శుక్రవారం ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి నీ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు మరియు ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఆలయానికి ఆహ్వానించి ప్రత్యేక దర్శనం స్వామివారి అభిషేకం అర్చన చేయించి తీర్థప్రసాదాలు అందించారు అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులకు ఆలయ ఈవో బి సదయ్య మరియు చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ లు శాలువాతో సన్మానించి మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని బహుకరించారు ఈ నేపథ్యంలో అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంనికి మంచి రోజులు వచ్చాయని ఈ నియోజకవర్గానికి కాక కుటుంబ సభ్యులకు విడదీయలేని బంధం ఉన్నదని మా నాన్న గారిని ఇక్కడ చాలామంది గుర్తుంచుకోవడం జరిగిందని అదేవిధంగా నేను కూడా ఎంపీగా ఈ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని మళ్లీ ఇప్పుడు పార్లమెంట్ నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని త్వరలో మీరు అనుకునే కోరిక నెరవేరుతుందని అన్నారు అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మరియు నేను కలిసి సీఎం రేవంత్ రెడ్డి తోటి చర్చించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తప్పకుండా కృషి చేస్తామని దానికి సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసే ప్రయత్నం తప్పకుండా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ డైరెక్టర్లు కనకిరెడ్డి సతీష్ శ్రీకాంత్ ఆరెల్లి మొండయ్య నాయకులు అల్లం సతీష్ మాజీ సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి ఈరవేనా శంకర్ శివశంకర్ ఎల్లయ్య సతీష్ గౌడ్ రాజు తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కొత్తపేట, విరాట్ లెవెన్, చందులెవెన్,చిరంజీవి లెవెన్ జట్ల విజయం



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 8 /అక్షర్సన్ న్యూస్ :**

పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న రాజీవ్ గాంధీ మూడవ అంతరాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో భాగంగాశుక్రవారం నాడు నాలుగు జట్లు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్ లో మిషన్ లెవెన్ జట్టు పై కొత్తపేట జట్టు 49 పరుగుల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసి నా కొత్తపేట జట్టు 10 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 98 పరుగులు సాధించారు. మిషన్ లెవెన్ జట్టు 6 వికెట్ల నష్టానికి 49 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. కొత్తపేట జట్టులోని చందర్ 16 వంతుల్లో 27 పరుగులు,నరి 14 బంతుల్లో 25 పరుగులు సాధించారు. కొత్తపేట జట్టులోని కిరణ్ కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని భద్రాచలం పట్టణ ఎస్ సి సెల్ అధ్యక్షులు రాసమల్ల రాము అందజేశారు రెండవ మ్యాచ్లో బట్టా బ్రదర్స్లెవెన్ జట్టుపై విరాట్ లెవెన్ జట్టు 14 పరుగుల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన విరాట్ లెవెన్ జట్టు పది ఓవర్ లో 61 పరుగులు సాధించారు. దానికి ప్రతిగా బట్టా లెవెన్ బ్రదర్స్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 47 పరుగులు సాధించి ఓటమి పాలయ్యారు. విరాట్ లెవెన్ జట్టులోని శేఖర్ కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని పట్టణంలోని ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం వెంకట్, ధన్ రాజ్ లు అందజేశారు.

మధ్యాహ్నం జరిగిన మూడో మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన చందు లెవెన్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 91 పరుగులు చేశారు. ప్రతిగా యంగ్ స్టార్స్ కొత్తగూడెం జట్టు 52 పరుగులు మాత్రమే చేసి 39 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. చందు లెవెన్ జట్టులోని మురళి 16 బంతుల్లో 29 పరుగులు మనోజ్ 15 బంతుల్లో 23 పరుగులు, బబ్లు నాలుగు బంతుల్లో 13 పరుగులు సాధించారు. మంచి ప్రతిభ కనబరిచిన మనోజ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఛతీస్గఢ్ స్టార్ కెప్టెన్ సుభాని అందించారు. సాయంత్రం జరిగిన నాలుగవ మ్యాచ్లో దుమ్ముగూడెం జట్టుపై చిరంజీవి లెవెన్ జట్టు 44 పరుగులు తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన చిరంజీవి లెవెన్ జట్టు 5 వికెట్ల నష్టానికి 94 పరుగులు సాధించారు. చిరంజీవి లెవెన్ జట్టులోని సారథి నాలుగు సిక్సులు, ఒక ఫోర్ సాయంతో 14 బంతుల్లో 32 పరుగులు సాధించారు. నితిన్ పది బంతుల్లో 20 పరుగులు సాధించారు. చిరంజీవి లెవెన్ జెట్ లోని షారుక్ కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పినపాక మహిళ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ కార్యదర్శి పందాల సరిత అందజేశారు.

ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ వ్యవస్థాపకులు పొలమూరి బసవరాజు, కాపుల శ్రీను(ఏసు), తెల్లం నరేష్, షేక్ అలీమ్, మణికంఠ, పొడుతూరి ప్రేమ సాయి తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి దేవాలయంలో కన్నుల పండుగగా మహాశివరాత్రి వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 8/ అక్షరం న్యూస్ : మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శైవ క్షేత్రాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయాల్లో భక్తుల సందడితో నిండిపోయింది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కెండేయనగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా కొనసాగాయి. ఆలయంలో తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి ప్రారంభించారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలను అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే దేవాలయానికి చేరుకోవడం మొదలు పెట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ నిర్వహకులు ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. ఆలయ కమిటి, బస్తీ కమిటి, యూత్ కమిటి సభ్యులు ప్రత్యేక సదుపాయాలను కల్పించారు. నవోదయ యూత్ అధ్యక్షులు కోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో పరమశివుడి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉపవాస దీక్ష లో ఉన్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యాం కుమార్, గద్దె యాదగిరి, మునిగపాటి విష్ణు, వర్కల చందు, యూత్ సభ్యులు చిన్నబాయి, మల్లేష్, ప్రభాకర్, చింటూ రెడ్డి, శశిరాజ్, నవీన్, వై భాస్కర్, మధు గౌడ్, విజయ్ యాదవ్, లల్లి యాదవ్,శివ, భరత్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మార్చి 11న బహిరంగ వేలం.. కం టెండర్

**ఓదెల/పెద్దపల్లి మార్చి 08(అక్షరం న్యూస్)**

ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఈనెల 11న పేలాలకు పుట్నాలు అమ్ముకొని అక్క పొందుట కోసం వేలంపాట కం టెండర్ నిర్వహించబడని అందుకు ధారావత్తు లక్ష రూపాయలు పార్కింగ్ ధారావత్ 3 లక్షలు చెల్లించి బహిరంగ వీరంపాట్లో ఆసక్తి గలవారు పాల్గొనాలని వేలంపాట దక్కించుకున్న వారు తేదీ 12 మార్చి 2024 నుండి 2 మార్చి 2025 వరకు అమ్ముకొనుటకు హక్కు పొంద గలరని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు

## సమాజంలో స్త్రీని గౌరవించినప్పుడే సమాజాభివృద్ధి : ఏర్వ కుమార స్వామి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 8/ అక్షరం న్యూస్ :**

సమాజంలో స్త్రీని గౌరవించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డినగర్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం దక్కిన నాడే నవ సమాజ రూపం దాలుస్తుందని వివరించారు. క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలే ఈ సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని వివరించారు. అనంతరం మహిళలకు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సంస్కృతిక కార్యదర్శి గోంత్యల శ్రీనివాస్, ప్రవీణ్ సన్నీ, కత్తుల చేన్నమ్మ కనకవ్వ, అనిత, గౌరీ, ప్రేమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## శివ నామ స్మరణతో మారు మ్రోగిన “శివాలయాలు”

### -తండోపతండాలుగా పోటెత్తిన భక్తజనం





**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 8 (అక్షరం న్యూస్)**

మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివ నామస్మరణతో శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. సిరిసిల్ల పట్టణం మున్సిపల్ ప్రక్కన విశ్వనాథ ఆలయం, శివనగర్ శివాలయం మొదలగు ఆలయాలలో ఉదయం 5 గంటల నుండి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. శివునికి ఇష్టమైన పాలు, పెరుగు, నెయ్యి, మొదలగు పంచామృతాలు మరియు మారేడు దళం, ఏకబిల్వం, పూల దళాలతో అభిషేకాలు చేశారు. అనంతరం భజనలు చేసి రాత్రి 12 గంటలకు లింగోద్భవ కార్యక్రమము నిర్వహించారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు. ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం

మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా గోదావరి పుణ్యస్నానాలు చేసిన భక్తులు. జాగరణ దివ్య జ్యోతి లతో ఉపవాసా దీక్షలతో శివనామస్మరణ.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:**

శివనామస్మరణ తో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని శైవ క్షేత్రాలు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామునే భక్తులు మహిళలు గోదావరి పుణ్య స్నానాలు ఆచరించి ఉపవాసాల దీక్షకు కావలసిన పూజా సామాను కొనుగోలు చేశారు గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మార్కండేయ శివాలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల విందుగా అత్యంత వైభవంగా జరిగింది భక్తులు మహిళలు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని చూడముచ్చటగా తిలకించారు కోదండ రామాలయంలోని శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తడంతో భక్తులు కాస్త ఇబ్బందులకు గురయ్యారు జనగామలోని శ్రీ త్రిలింగేశ్వర ఆలయం పవర్ హౌస్ కాలనీలోని కాశీ విశ్వేశ్వర ఆలయం ఎన్టిపిసి లోని శివాలయం శివనామస్మరణతో భక్తుల ప్రత్యేక పూజలతో అభిషేకాలు శివలింగోద్ భావాలు పూజలు నిర్వహించారు.




## ఆకట్టుకుంటున్న సంపూర్ణ చిరుతల రామాయణ



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 08 (అక్షరం న్యూస్)
తిమ్మాపూర్ మండల మల్లాపూర్ గ్రామంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కొనసాగుతోంది. ఇందులో భాగంగా రెండో రోజు శుక్రవారం రాత్రి శ్రీరామచంద్రుడు వనవాసం వెళ్ళుట, భరతుడికి పట్టాభిషేకం తదితర ఘట్టాల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. తొలిరోజు లాగే రెండవ రోజు కూడా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి రామాయణం నాటక ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా తిలకించారు.

## బ్రహ్మంగారి దేవస్థానంలో ఘనంగా శివపార్వతిల కళ్యాణ మహోత్సవం





రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మార్చి 8 (అక్షరం న్యూస్)
గంభీరావుపేట మండలం సముద్రలింగా పూర్ గ్రామంలోని బ్రహ్మంగారి దేవస్థానం లో మహాశివరాత్రి రోజున శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు శివుడికి పూలు,పండ్లు ఫలహారాలు అభిషేకలు చేసి భక్తి కీర్తనలు శివుని నామస్మరణలతో ఉంటారు.రాత్రి ఉపవాసంతో పాటు జాగారం ప్రత్యేకంగా ఆచరిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాను ఉదయ్,ఆలయ చైర్మన్ తాటికొండ తిరుపతి చారి,విశ్వకర్మ సంఘం చైర్మన్ లక్ష్మీనర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన భవన్, సమ్మక్క, సారక్క భవనాల నిర్వహణకు ధరఖాస్తుల ఆహ్వానం



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 8 (అక్షరం న్యూస్)
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం నకు సంబంధించిన గిరిజన భవన్, సమ్మక్క సారక్క భవనాల పూర్తి నిర్వహణ బాధ్యతను అప్పగించుట కొరకు నిర్ణయించడం జరిగిందని, ఈ నిర్వహణ బాధ్యతను చేయగోరు అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు భవనాలు నిర్వహణ బాధ్యతలను తీసుకొను అభ్యర్థులు దరఖాస్తు ఫారం ఒక్కంటికి రూ.1000/-(అక్షరాల వేయి రూపాయలు మాత్రమే) చెల్లించి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం నుండి అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల లోపు ఈనెల 13వ తేదీ వరకు దరఖాస్తులు పొందాలని ఆయన అన్నారు. ధరావతు సొమ్ము రూ.10,000/-డిడి రూపంలో ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ భద్రాచలం వారి పేరున తీసుకొని దరఖాస్తు ఫారం నకు జతపరిచి ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 1:00 లోపు సమర్పించాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ భద్రాచలం వారిచే నియమించబడిన కమిటీచే ఈనెల 14వ తేదీ సాయంత్రం మూడు గంటలకు అర్హులైన అభ్యర్థిని ఎంపిక చేయబడునని నిర్వహణ బాధ్యతలు అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన అన్నారు. కావున ఆసక్తి కలిగిన గిరిజన అభ్యర్థులు ప్రకటించిన తేదీలోపు దరఖాస్తులను సమర్పించి సకాలంలో పాల్గొనాలని, తేదీని మరియు నియమ నిబంధనలను మార్చుటకు లేదా రద్దు చేసే అధికారం ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం వారికి కలదని, పై కార్యాలయం నుండి మిగతా వివరాలు, నిబంధనల గురించి 6302748692, 9948025774 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవలసిందిగా ఆయన కోరారు.

## శ్రీసోమేశ్వర లక్ష్మినరసింహ స్వామీ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

జనగామ మార్చి 8 (అక్షరం న్యూస్)
పాలకుర్తి సోమనాథుడి ఆలయంలో శుక్రవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలోనీ పలు ప్రాంతాల్లో కలియ తిరు గుతూ అధికారులకు భక్తులకు తగు సూచ నలు చేస్తూఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మహా శివరాత్రి పండుగ శు భాకాంక్షలు తెలి పారు.మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలోపాల్గొన్నారు.అనంతరం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి నారు ,ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ,మహాశివరాత్రి జాతర బ్రహ్మాండంగా జరగాలనీ భక్తుల దర్శనార్థం జాతరలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తూ,అధి కారులు అప్రమతంగా ఉండాలని సూచిం చారు,ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, ఆలయ ధర్మకర్తలు, పాల్గొన్నారు



# సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ స్థాయిలో అత్యల్ప నీటి వినియోగ అవార్డు

**అభినందనలు తెలిపిన సంస్థ చైర్మన్ ఎండి ఎన్.బలరామ్ డైరెక్టర్ ( ఈఅండ్ఎం) డి సత్యనారాయణ రావు**






భద్రాద్రి కొత్తగూడెం మార్చి 8 (అక్షరం న్యూస్)
మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయస్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్ గా అరుదైన అవార్డును కైవసం చేసుకుంది.ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ జాతీయస్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రధానోత్సవ వేడుకలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అతిథులు అందజేశారు. జాతీయస్థాయిలో 500 మెగావాట్ల పై బడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ,ప్రైవేట్ రంగ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ అవార్డును సాధించడం పట్ల సంస్థ చైర్మన్ ఎండి ఎన్ .బలరామ్ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి. సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఒక గంటలో ఒక మెగా వాట్ విద్యుత్ ఉత్పాదనకు గరిష్టంగా మూడు ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ఒక ప్రామాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు సూచిస్తుంటారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటూ ఉంటుంది. అయితే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తాను తీసుకున్న ప్రత్యేక చర్యలు, వినియోగిస్తున్న సాంకేతికత వలన ఒక గంటలో మెగావాట్ విద్యుత్ ఉత్పాదనకు నిర్దేశించిన ప్రమాణాల కన్నా తక్కువగా అనగా 2.8 ఘనపు మీటర్ల నీటిని మాత్రమే వినియోగిస్తోంది. దీనితో ఈ అవార్డును జాతీయస్థాయిలో దక్కించుకుంది. గతంలో కూడా ఈ తరహా అవార్డులను ఇదే ప్లాంటు పలుమార్లు అందుకుంది. ప్రత్యేక శ్రద్ధ- ఆధునిక సాంకేతికత తో గుర్తింపువిద్యుత్ ఉత్పాదనకు అతి తక్కువ నీటిని వినియోగించుకోవడం కోసం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ముఖ్యంగా హైడ్రోబిన్ సిస్టం వినియోగించడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉంటుంది. అలాగే జీరో లిక్విడ్ డిస్చార్జి (జెడ్ఎల్.డి) వ్యవస్థలను కూడా నిర్వహించడం వల్ల ప్లాంట్ లో వివిధ విభాగాల నుంచి బయటకు విడుదలవుతున్న అపరిశుభ్ర నీటిని సైతం పూర్తి స్థాయిలో శుద్ధి చేస్తున్నారు. తిరిగి వినియోగిస్తున్నారు. అలాగే ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే ఫ్లై యాష్ ను ఎప్పటికప్పుడు బయటకు రవాణా చేస్తూ ఉండటం వల్ల ఈ ప్రక్రియకు వాడాల్సిన నీటిని కూడా పొదుపు చేయగలుగుతున్నారు. నిరంతరాయంగా నీటి నాణ్యత మరియు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలోనే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం "బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ ప్లాంట్" గా ఎంపికైంది. ఈ అవార్డును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తరఫున అధికారులు కె చంద్రలింగం, ఎల్. జె. వి సుబ్బారావు , ఐఆర్ ఈ డి మాజీ డైరెక్టర్ నుంచి అందుకున్నారుపర్యావరణ చర్యలకు అనేక అవార్డులు.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో యాజమాన్యం తీసుకుంటున్న అనేక పర్యావరణహిత చర్యలకు ఇప్పటికే పలు జాతీయస్థాయి అవార్డులను ఈ కేంద్రం అందుకుంది. నూటికి నూరు శాతం ఫ్లై యాష్ ను సద్వినియోగం చేస్తున్నందుకుగాను దక్షిణ భారత స్థాయిలో అత్యుత్తమ ప్లాంట్ గా మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారి ద్వారా గోవాలో గత నెలలో జరిగిన ఒక కార్యక్రమంలో అవార్డు ను అందుకుంది. ఈ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుండి ప్రతి ఏడాది




అత్యుత్తమ ఫ్లై యాష్ వినియోగం అవార్డులు కూడా అందుకుంటూ వస్తోంది. ఇదిలా ఉంటే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నూరు శాతం పర్యావరణహిత ప్లాంట్ గా రూపుదిద్దడం కోసం సుమారు 696 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లూ గ్యాస్ డి సల్ఫరైజేషన్ (ఎఫ్.డి.జి) అనే వ్యవస్థను కూడా సింగరేణి సంస్థ ఏర్పాటు చేస్తోంది. త్వరలో నిర్మాణం పూర్తి కావస్తోంది . ఇటువంటి భారీ నిర్మాణాన్ని చేపట్టిన తొలి ప్రభుత్వ సంస్థగా సింగరేణి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందనుంది.

## స్వయం సేవక సంఘాల మహిళా సదస్సుకు మహిళల్ని సమీకరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా**



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 8 (అక్షరం న్యూస్)
రాష్ట్రస్థాయి స్వయంసేవక సంఘాల మహిళా సదస్సు పరేడ్ గ్రౌండ్స్ సికింద్రాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి 12న తెలంగాణ రాష్ట్ర మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టనున్న రాష్ట్రస్థాయి స్వయం సేవక సంఘాల మహిళా సదస్సుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పెద్ద ఎత్తున మహిళల్ని సమీకరించి హైదరాబాద్ పంపాలి.జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా శుక్రవారం సాయంత్రం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి మండలం నుంచి,4 మున్సిపాలిటీల నుంచి 50 మంది మహిళల కు అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అన్ని విధాల కృషి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.
మహిళా సంక్షేమ కార్యక్రమానికి పాల్గొను స్త్రీలకు ఐడి కార్డులు, ఉదయం బ్రేక్ ఫాస్ట్, ప్రత్యేకంగా రెండు లీటర్ల మంచినీళ్ల బాటిల్, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు, రాత్రి భోజనం ఏర్పాట్లు, ప్రతి బస్సులో ఒక లైజనింగ్ ఆఫీసర్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
హైదరాబాద్ వెళ్లే బస్సులకు బ్యానర్లు రాయించాలని, ఉదయం 6 గంటలకు భద్రాచలం, కొత్తగూడెం నుంచి బస్సులు బయలుదేరే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూర్తి రక్షణ, కార్యక్రమం అనంతరం వారి వారి గ్రామాలకు వెళ్లే వరకు రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీఓలు, ఎంపీఓలు సహకరించాలని కోరారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ బస్సులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ డిఎం తో మాట్లాడాలని ఆదేశించారు. ఈ పూర్తి కార్యక్రమాన్ని డిఆర్ డిఓ విద్యా చందన, జడ్పీ సీఈఓ ప్రసన్న రాణి ప్రణాళిక బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి గన్యా, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఖరారు



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 8 (అక్షరం న్యూస్)
ఈ నెల 11న జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన మరియు ఇందిరమ్మ ఇళ్ల పథక ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్, ఎస్పీ రోహిత్ జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర క్యాబినెట్ మంత్రులతో కలిసి భద్రాచలం పర్యటించనున్నారని తెలిపారు. ఉదయం ముందుగా సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మిథిలా స్టేడియంలో ఏర్పాటుచేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, తదుపరి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారని, తదుపరి భోజన అనంతరం, మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో మాట్లాడుతూ హెలిపాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద అంబులెన్స్, డాక్టర్లు, ఫైర్ ఇంజన్, మొదలగు అత్యవసర ఏర్పాట్లు చేయాలన్నారు.ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ తో మాట్లాడుతూ కళ్యాణ మండపం వద్ద ఎలక్ట్రికల్, జనరేటర్, ఏసీల ఏర్పాటు వాహనాల పార్కింగ్ కొరకు వసతి ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు.ముఖ్యమంత్రి దైవదర్శనం, సమీక్షా సమావేశం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు సిట్టింగ్ అరేంజ్మెంట్, మంచినీటి వసతి, పరిశుద్ధ శాఖాహార భోజన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆర్డీఓ భద్రాచలం ను ఆదేశించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై జరిగిన, జరగవలసిన పనులు పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. బార్ కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ ఏర్పాట్లు, కుర్చీలు ఏర్పాట్లు, మణుగూరులో జరిగే బహిరంగ సభ, ఏర్పాట్లన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు.
భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవి ని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం డిఆర్ఓ రవీంద్రనాథ్ ను అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ రవీంద్రనాథ్, డిఆర్ డిఓ విద్యాచందన, జిల్లా పరిపాలన అధికారి గన్యా, డి ఎం హెచ్ ఓ శిరీష, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్డీఓ కే దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఆర్అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు , ఎక్సైజ్ సూపర్ డెంట్ జానయ్య, ఇరిగేషన్ ఈఈ అర్జున్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి మంత్రికి ఆహ్వానం

హన్మకొండ మార్చి 8 (అక్షరం న్యూస్)
అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో వంద సంవత్సరాల చరిత్ర గల ఎంతో మహిమాన్వితమైన అటువంటి ఆలయం శ్రీ రేణుక నాగేంద్ర స్వామి ఆలయం ప్రతి నాలుగు సంవత్సరములకు ఒకసారి అమ్మవారికి విశేషంగా కళ్యాణము పట్నాలు నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ అందులో భాగంగా శుక్రవారం మంత్రి కొండా సురేఖ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆలయ ప్రధాన పూజారి వోడపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో అత్యంత మహిమాన్వితమైనటువంటి ఆలయం రేణుక ఎల్లమ్మ దేవాలయం కోరిన కోరికలు తీర్చే తల్లి కళ్యాణం, పట్నాలు ప్రతి నాలుగు సంవత్సరములకు ఒకసారి విశేషంగా భక్తజన సందోహంతో నిర్వహిస్తామని, భక్తులకు మహానదానం అమ్మవారి ప్రసాదం ప్రతి ఒక్కరికి అంది స్తామని, మంత్రి కొండా సురేఖ వారి సహాయ సహకారాలు దేవాలయానికి ఎల్లప్పుడూ ఉంటాయని తెలపడం గొప్ప విషయం. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని తెలిపారు.



# ఎన్నికల వేళ వంటగ్యాస్‌పై రూ.100 తగ్గింపు!

**నారీశక్తిపై భారం తగ్గించేందుకే.. మహిళా దినోత్సవాన మోదీ ప్రకటన**
**ఢిల్లీలో ఇక రూ.803కే సిలిండర్.. 'ఉజ్వల్' లబ్ధిదారులకు రూ.503కే**
**తగ్గింపు ధర తక్షణమే అమల్లోకి.. పెట్రోల్, డీజిల్ రేట్లు యథాతథం**
**5 రాష్ట్రాల ఎన్నికలకు ముందు గత ఆగస్టులో గ్యాస్‌పై 200 తగ్గింపు**



న్యూఢిల్లీ, మార్చి 8: లోక్‌సభ ఎన్నికల వేళ ప్రధాని మోదీ మహిళలకు ఓ వరం ప్రకటించారు. వంటగ్యాస్ (ఎల్‌పీజీ) సిలిండర్ ధరను రూ.100 తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఇది తక్షణమే.. శుక్రవారం అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారీశక్తిపై భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని శుక్రవారం 'ఎక్స్'లో వెల్లడించారు. 'ఇవాళ మహిళా దినోత్సవాన ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.100 తగ్గించాలని మా ప్రభుత్వం నిర్ణయంచింది. మహిళల సాధికారత, వారి జీవన సౌలభ్యం మా లక్ష్యం. వీటికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని పేర్కొన్నారు. అయితే పెట్రోలు, డీజిల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పూ లేదు. రికార్డు స్థాయిలో గత 23 నెలలుగా వీటి ధరలు నిలకడగా ఉండడం గమనార్హం. కాగా.. గత ఆరు నెలల్లో ఎల్‌పీజీ సిలిండర్ ధర తగ్గించడం ఇది రెండోసారి. గత ఆగస్టులో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు సిలిండర్ ధరను రూ.200 తగ్గించారు. అలాగే ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులకు సిలిండర్‌పై రూ.300 వరకు సబ్సిడీ ప్రకటించారు. ఇది బీజేపీకి బాగా లబ్ధి చేకూర్చింది. రాజస్థాన్, ఛత్తీసగఢ్, మధ్యప్రదేశ్‌లలో భారీ విజయానికి తోడ్పడిందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకునే మోదీ ఇప్పుడు మరో వంద రూపాయలు తగ్గించారని వ్యాఖ్యానిస్తున్నాయి. అంతేకాదు.. ఉజ్వల యోజన లబ్ధిదారులకు రూ.300 సబ్సిడీని వచ్చే ఏడాది మార్చి వరకు పొడిగించాలని కేంద్ర కేబినెట్ గురువారమే నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి మోదీ హయాంలో గత తొమ్మిదేళ్లలో వంటగ్యాస్ ధర ఆకాశాన్నంటింది. 2020 నుంచి ఉజ్వల లబ్ధిదారులను మినహాయించి మిగతావారికి ఎల్‌పీజీ సబ్సిడీ ఇవ్వడం కేంద్రం ఆపేసింది. నిరుడు ఆగస్టులో 14.2 కిలోల సిలిండర్ ధర అత్యధికంగా రూ.1,102గా ఉండేది. దీనిపై కాంగ్రెస్, ఇతర విపక్షాలు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేశాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రూ.500కే సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించి విజయం సాధించింది కూడా. ఈ నేపథ్యంలోనే కేంద్రం గత ఆగస్టులో సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. దరిమిలా ఢిల్లీలో రూ.903కే సిలిండర్ అందుతోంది. ఇప్పుడు రూ.వంద తగ్గడంతో వినియోగదారులకు రూ.803కే అందనుంది. ఉజ్వల లబ్ధిదారులకు మాత్రం రూ.503కే లభిస్తుందని కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీపసింగ్ పూరి 'ఎక్స్'లో వెల్లడించారు. కాగా.. వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ.100 తగ్గించడంతో కేంద్ర ఖజానాపై రూ.12 వేల కోట్ల భారం పడనుంది.

# మినీ స్కర్టులతో కోణార్క్ శిల్పాలు

**ఇప్పటి ఫ్యాషన్ ఏనాడో చూపిన భారత్**
**నేషనల్ క్రియేటర్స్ అవార్డుల వేదికపై మోదీ**




ఆధునిక వస్త్ర శైలిని శతాబ్దాల క్రితమే ప్రపంచానికి భారత్ పరిచయం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఫ్యాషన్ రంగంలో ఆధునిక పోకడగా భావించే మినీ స్కర్టుల ధారణను కోణార్క్‌లోని శిల్పాల్లో చూడొచ్చునని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో శుక్రవారం జరిగిన ప్రప్రథమ నేషనల్ క్రియేటర్స్ అవార్డుల ప్రధానోత్సవంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'కోణార్క్‌లో శతాబ్దాలకాలం నాటి విగ్రహాలు మినీ స్కర్టులు, చేతిలో పర్సుతో ఉండటం చూస్తారు" అని మోదీ తెలిపారు. యువ కంటెంట్ క్రియేటర్ జాన్వీ సింగ్‌కు హెరిటేజ్ ఫ్యాషన్ ఐకాన్ అవార్డును ఈ కార్యక్రమంలో భాగంగా మోదీ అందించారు. అవార్డు ప్రదానం తర్వాత జాన్వీతో మోదీ భారతీయ ప్రాచీక కళాత్మకతపై ఆసక్తికరమైన సంభాషణ సాగించారు. భారతీయ వారసత్వం, సంస్కృతి ఏమిటనేది వస్త్ర రంగంలో ప్రపంచానికి తెలిపే కంటెంట్‌ను తయారుచేయాలని జాన్వీ సహా అవార్డులు అందుకున్న విజేతలందరినీ మోదీ కోరారు.

# టెట్ వేయాలని.. 11న ఛలో హైదరాబాద్

**టీచర్ పోస్టులను పెంచాలి**
**డీఎస్సీతో పాటు టెట్ నిర్వహించాలి**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



ముషీరాబాద్, మార్చి 8: డీఎస్సీతో పాటు టెట్ వేసి, టీచర్ పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. డీఎస్సీతో పాటు టెట్ నిర్వహించడం అనవాయితీ అని, పక్క రాష్ట్రాలలో టెట్ వేసి విషయం ప్రభుత్వం గమనించి వెంటనే చర్యలు చేపట్టాని డిమాండ్ చేశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేశ్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ టెట్ రాసి ఉత్తీర్ణత సాధించకుండా టీచర్ పోస్టు రాయడానికి అర్హత లేదని, నిరుద్యోగల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని టెట్ నిర్వహించాలని కోరారు. నిరుద్యోగుల వయో పరిమితిని రెండేండ్లు పెంచడంతో ఎంతో మంది నిరుద్యోగుల జీవితాల్లో ఆశలు చిగురించాయన్నారు. అలాంటి వారికి డీఎస్సీ రాసుకునే అర్హత కల్పించకపోవడం, వయో పరిమితి పెంచి ఉపయోగం ఏంటని? ఒకసారి సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టెట్ డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. టెట్ నిర్వహించి ఆరు నెలలు అవుతుందని, అందులో పది శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారని, ఈ నేపథ్యంలో మరోమారు టెట్ నిర్వహించాలని కోరారు.

డీఎస్సీ పరీక్ష నిర్వహణకు టెట్ నిర్వహణకు మధ్య మూడు నెలల వ్యవధి ఉన్నదన్నారు. గతంలో పోస్టులు తక్కువగా ఉండటం, సిలబస్ మారడం వల్ల చాలా మంది అర్హత సాధించలేకపోయారని అన్నారు. బీఈడీ, డీఈడీ పాసైన నిరుద్యోగులు టెట్ వేయకపోవడంతో తీవ్ర సంతృప్తితో ఉన్నారని, ఒక అవకాశం కోల్పోతామనే ఆవేదన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 24 వేల టీచర్ పోస్టుల ఖాళీగా ఉంటే కేవలం 11 వేల పోస్టులు భర్తీ చేస్తామనడం సరికాదన్నారు. 24 వేల టీచర్ పోస్టుల భర్తీకి, టెట్ వేసి డీఎస్సీ నిర్వహించాలనే డిమాండ్‌తో 11న ఇందిరా పార్కు వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు.

# బీఆర్ఎస్‌లోనే ఉంటా

**పార్టీ మార్పు ప్రచారం అవాస్తవం**
**నా కుమారుడికి ఎంపీ టికెట్ వద్దు**
**అల్లుడి కాలేజీ కూల్చివేతపైనే**
**వేం నరేందర్‌రెడ్డిని కలిశా**
**కేటీఆర్‌తో సమావేశంలో**
**మాజీ మంత్రి మల్లారెడ్డి**



హైదరాబాద్, మార్చి 8: మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెసలో చేరుతున్నారన్న ప్రచారం నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. మల్లారెడ్డిని పిలిపించుకుని మాట్లాడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో శుక్రవారం కేటీఆర్‌తో మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డి సమావేశమయ్యారు. పార్టీ మార్పు అంశం, మల్కాజిగిరి ఎంపీ టికెట్ కేటాయింపు, మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాల భవనం కూల్చివేతతో పాటు పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తిలేదని, కేసీఆర్ వెంటే నడుస్తానని మల్లారెడ్డి ఈ సందర్భంగా చెప్పినట్లు తెలుస్తోంది. పార్టీ మారుతున్నానన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేయడమే కాక.. తన కుమారుడికి మల్కాజిగిరి ఎంపీ సీటు వద్దని, వేరే ఎవరికైనా ఇవ్వాలని కేటీఆర్‌తో మల్లారెడ్డి పేర్కొన్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కాలేజీ భవనాల కూల్చివేతపై మాట్లాడేందుకే సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసినట్లు మల్లారెడ్డి వివరణ ఇచ్చినట్లు తెలిసింది. కాగా, బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి టికెట్ ఇవ్వకపోయినా.. తన కుమారుడు బరిలో ఉంటారని మల్లారెడ్డి గతంలో వ్యాఖ్యానించారు. అలాంటిది ప్రస్తుత నిర్ణయం వెనుక వేరే ఉద్దేశం ఉండి ఉంటుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే, మల్లారెడ్డి పార్టీ మారనని అధిష్ఠానానికి చెప్పినప్పటికీ.. దానిని నమ్మలేమని బీఆర్ఎస్ వర్గాలు అంటున్నాయి.

# ముగిసిన ప్రాజెక్టుల పరిశీలన..

**మరిన్ని పరీక్షల తరువాతే నివేదిక !**



హైదరాబాద్: కాళేశ్వరం అనుబంధ మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నిర్మాణ వైఫల్యాలు, నిర్వహణ లోపాలు ఉన్నట్లు నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ నిపుణుల బృదం అంచనాకు వచ్చింది. ఈ మేరకు బ్యారేజీల డిజైన్లను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లి కొలతలు తీశారు. డిజైన్ల మేరకు నిర్మాణాలు జరగలేదనే సందేహం వ్యక్తం చేసినట్లు పక్కా సమాచారం. అయితే భూసార పరీక్షలు, బ్యారేజీకి వాడిన మెటీరియల్‌ను తాము కోరిన విధంగా పరీక్షలు చేసి నివేదికలు ఇవ్వాలని నిపుణుల బృందం రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులను కోరింది.

గత రెండు రోజులుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ ప్రతినిధి బృందం అనేక సందేహాలు, వైఫల్యాలను గమనించినట్లు తెలుస్తోంది. తొలుత మేడిగడ్డ బ్యారేజీని నిర్మించిన డిజైన్లు పరిశీలించి కొలతలు తీయగా డిజైన్ల మేరకు కొలతలు లేవనే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అలాగే మహా రాష్ట్ర వైపున్న మేడిగడ్డ 7వ బ్లాక్, తెలంగాణ వైపున్న 1వ బ్లాక్ భూసారాల్లో వ్యత్యాసం, నీటి ప్రవాహ వేగాల్లో వైరుద్యాలు ఉన్నట్లు నిపుణుల బృదం పరిశీలనలో తెలిసింది.

వరదల సమయంలోమిగతా బ్లాక్ ల్లో కంటే 7వ బ్లాక్ నుంచి లోతులో గోదావరి ప్రవహించిందనీ, సెకను వేగం 100లశాతం పెరిగిందని నిపుణులు గమనించినట్లు సమాచారం. ప్రవాహ వేగం, సామర్థ్యానికి మించి నీటి నిల్వ ఉండటం కూడా ఒక కారణంగా భావించినట్లు తెలుస్తోంది. భూసారంలో తేడాలున్నట్లు ఎలక్ట్రో రెసిస్టివిటీ టెస్ట్ (ఈ ఆర్ టీ) రిపోర్టు ద్వారా నిపుణుల బృందం గమనించింది. రాఫ్ట్ సీకెంట్ పైల్స్ మధ్య ఇసుక ఏమేరకు ఒత్తిడికి గురయిందనే అంశాన్ని నిపుణుల బృందం పరిశీలించింది. భూసారాల్లో వ్యత్యాసాలున్నప్పుడు నిర్మాణాల్లోతీసుకోవల్సిన జాగ్రతలు తీసుకోలేదనే అభిప్రాయంలో నిపుణుల బృందం ఉన్నట్లు తెలుస్తోంది.

శుక్రవారం సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ జె. చంద్రశేఖర్ సారథ్యంలో ఎన్డీఏ నిపుణుల బృందం సభ్యులు సెంట్రల్ సాయిల్ అండ్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యుసీ. విద్యార్ధి, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త ఆర్ఆర్ పాటిల్, కేంద్ర జలసంఘం డైరెక్టర్లు శివకుమార్ శర్మ, రాహుల్, ఎన్డీఎస్ఏ టెక్నికల్ డైరెక్టర్ అమితాబ్ శాస్త్రవేత్తల బృందం అన్నారం సుందిళ్ల బ్యారేజీతో పాటు సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలను పరిశీలించింది. అన్నారం సీపేజ్ ఏర్పడిన 10 బ్లాక్‌తో పాటుగా 38,28 పియర్లను పరిశీలించింది. దెబ్బతిన్న ప్రాంతాల్లో విస్తృతంగా పరిశోధనలు చేశారు. బుంగలు ఏర్పడగానే తీసుకున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకుంది.

పియర్ల దగ్గర గ్రౌంటింగ్ పనులను పరిశీలించింది. ఎల్ అండ్ టీ ప్రతినిధుల నుంచి ఈ బ్యారేజీలకు సంబంధించిన డిజైన్లను స్వాదీనం చేసుకుని నిర్మాణాల్లో ప్రతి ఇంచును పరిశీలించింది. స్ట్ర క్చరల్ ఇంజనీరింగ్ లో పియర్లకు బలం చేకూర్చే డయాఫ్రమ్ వాల్ పరిశీలించారు. అయితే గత వంద సంవత్సరాలుగా గోదావరి, ప్రాణహిత నదుల ప్రవాహవేగం, ప్రాజెక్టు నిర్మాణాలను అధ్యయనం చేసింది. నిపుణుల బృందం బ్యారేజీలను పరిశీలిస్తున్నప్పుడు రాష్ట్రానికి చెందిన అధికారులు, ఎల్ అండ్ టీ ప్రతినిధులను కూడా దగ్గరకు రానివ్వలేదు. అవసరమైన ఫోటోలను స్వయంగా ప్రతినిధి బృందం సభ్యులు తీసుకున్నారు.

పోలీసుల సహాయంతో లాంగ్ విజువల్స్ ను డ్రోన్ల సహాయంతో తీసుకున్నారు. నిపుణుల బృదం పరిశీలిస్తున్నప్పుడు ఎవరినీ దగ్గరకు రానీయ కుండా సుమారు కిలో మీటరు పరిధిలోనే ఉంచారు. భారీ సాయుధపోలీసు బలగాల పహారాలో నిపుణుల బృందం శుక్రవారం సాయంత్రం 6.30 గంటల వరకు క్షేత్రస్తాయిలోనే ఉంది. పరిశీలన అనంతరం కావల్సిన నివేదికలను అందివ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను నిపుణుల బృదం కోరింది. ప్రధానంగా మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్ తొలగించి కొత్తది నిర్మించడమా? లేదా బ్యారేజీ మొత్తానికి మరమ్మతులు చేయాల్సి ఉందా అనే అంశానికి ఈ నిపుణుల బృందం సూచనలు చేయనుంది.

పూర్తి స్తాయి నివేదిక నాలుగు నెలల్లో ఇవ్వనున్నట్లు నిపుణుల బృందం ప్రకటించినప్పటికీ అంతకు ముందే మేడిగడ్డ బ్యారేజీ అంశం పై మధ్యంతర నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. తొలివిడత పరిశీలనను పూర్తి చేసిన నిపుణుల బృందం హైదరాబాద్ కు చేరుకుని ఇక్కడి నుంచి ఢిల్లి%ు% వెళ్లనుంది. పరిశీలన అంశాలను ఎన్డీఏస్ తో సంప్రదించి అవసరమైతే మరోసారి క్షేత్ర పరీక్షకు నిపుణుల బృదం రానుందని అధికారులు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ నుంచి డ్యాంసేఫ్టీ అథారిటీ ఈఎన్సీ నాగేందర్ రావు, అధికారి సరళ ఈనిపుణుల బృందంతో ఉన్నారు.

## 12న రాష్ట్రస్థాయి మహిళా సదస్సు

**టెలికాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి వెల్లడి**

హైదరాబాద్, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురసరించుకొని ఈ నెల 12న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి మహిళా సదస్సును నిర్వహించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల సభ్యులతో నిర్వహించే ఈ సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు.

ఈ నేపథ్యంలో పరేడ్‌గ్రౌండ్‌లో చేసే సభా ప్రాంగణం, పారింగ్ తదితర ఏర్పాట్లపై శాంతికుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. టెలికాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రోడ్లు, భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.



# ఎస్సారెస్పీ కాలువలో ముగ్గురు యువకుల గల్లంతు..

ఎస్సారెస్పీ కాలువలో పడి ముగ్గురు యువకులు గల్లంతైన ఘటన తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా మెండోరా మండల పరిధిలో ఘోరం జరిగింది. ఎస్సారెస్పీ లక్ష్మీ కాలువలో పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. మండల పరిధిలోని జాక్రాన్‌పల్లి గన్యతండాకు చెందిన లోకేష్, సాయినాథ్, మున్నాలు ఆటవిడుపుగా ఎస్సారెస్పీ లక్ష్మీ కాలువలోకి దిగారు.

ఈ క్రమంలో ఈత రాని వారు నీటిలో పడి గల్లంతయ్యారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరకున్న రెస్క్యూ టీం ముగ్గురు యువకులు ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.



## మార్చి 11న ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా

**- ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి**

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-08 అక్షరం న్యూస్:** మార్చి 11న ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నా మని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహా చారి ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ ఆధ్వర్యంలో మార్చి 11న సోమవారం ఉదయం 9-30 గంటలకు పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఐటిఐ నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ మేళాకు హైదరాబాద్, కరీంనగర్ నుండి పలు కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. ఐటిఐ పాసైన అభ్యర్థులు, పాస్ అయి అప్రెంటిస్ షిప్ రాని అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in అనే వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని సరియైన ధృవపత్రాలతో (ఎస్.ఎస్.సి , ఐ.టి.ఐ., బయోడేటా, ఆధార్ కార్డ్ , రెండు ఫోటోలు, బ్యాంక్ అకౌంట్) పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో మార్చి 11న హాజరు కావాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పరమశివుడిని దర్శించుకున్న చల్మెడ దంపతులు

**- మహాశివరాత్రి పర్వదినాన రాజన్న సన్నిధిలో చల్మెడ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 08 (అక్షరం న్యూస్):** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ మహాశివుడి సన్నిధిలో వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, వారి సతీమణి సునీల, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, హనుమంతరావు, మహేందర్ యాదవ్, రాము, ప్రమోద్, తదితరులు ఉన్నారు.

## ఈశ్వరా.. పరమేశ్వరా

**- తీర్థాల సంగమేశ్వర దేవాలయాన్ని కూసుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మర్చి 8/ అక్షరం న్యూస్:** నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయం కూసుమంచిలోని గణపేశ్వరాలయం జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి అభిమానులు తదితరులు ఉన్నారు.

## కార్మిక రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్:** హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, సెంట్రల్ కమిటీ మెంబర్ గోశిక అశోక్ కార్మిక రత్న అంతర్జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ఆర్జీ 3 డివిజన్ సెంటినరీ కాలనీలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏ ఎల్ పి బ్రాంచ్ సెక్రటరీ బండారి కాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సింగరేణి మైన్స్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జక్కుల నారాయణ, ఆర్ జి వన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్, ఆర్జి-3 ) బ్రాంచ్ సెక్రటరీ ఇస్మాయిల్, సెంట్రల్ కమిటీ మెంబర్ మహమ్మద్ ఖాన్, ఎల్ పి ఫిట్ సెక్రెటరీ రంజిత్ కుమార్, శ్రీకాంత్, శ్రీను, అజయ్, విక్రం, మంగీలాల్, రవి మహేష్, రమేష్ డేవిడ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ లో మహిళ దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని డీ.ఎల్.పీ.ఓ అటుకాపురం శంకర్, ఎంపీటీసీ ధర్మల రాజసంపాత్,తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, భోగే లింగయ్య,సెక్రటరీ ఎం.ఏ.కరీమా బేగం,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సేవే మా లక్ష్యం.. సేవే మా భాగ్యం..

**- శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్.**
**- శివరాత్రికి ఆలయ ప్రాంగణంలో ఘనసేవ చేసిన ట్రస్ట్ సభ్యులు.**
**- అఖిలభారత అయ్యప్ప ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు జనగం శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 08 (అక్షరం న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా అఖిలభారత అయ్యప్ప ట్రస్ట్ వారు రాజన్న ఆలయ భక్తులకు ఎనలేని సేవలందించి చిరకాల పేరు తెచ్చుకున్నారు వారు చేసిన సేవలు భక్తులు ఎంతగానో మెచ్చుకొన్నారు. అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్టు వ్యవస్థాపక సభ్యులు జనగం శ్రీనివాస్. మాట్లాడుతూ.. నిరాడంబరంగా నాలుగు సంవత్సరాల నుండి కొనసాగుతున్న మా సేవలను భక్తులకు అంకితం అంటూ మేము చేస్తున్న మరియు చేసే సేవలు.

1) భక్తులకు వారి ఆరోగ్యమును దృష్టిలో పెట్టుకుని 48 గంటలు నిరంతరాయంగా మూలికలతో తయారుచేసిన ఔషధపు త్రాగునీరు మెడికేటెడ్ వాటర్ ను అందించినారు.

2) పాలు పండ్లు మరియు బిస్కెట్లు వృద్ధులకు చిన్న పిల్లలకు భక్తులకు నిర్ణీత వేళల్లో అందించినారు.

3) స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు ఎవరికీ ఇబ్బంది కలగనీయకుండా వరుస (క్యూ) పద్ధతి క్రమశిక్షణ పూర్వకంగా నిర్వహించినారు.

4) భక్తులకు అత్యవసర సదుపాయంలను ఘనంగా ఏర్పాటు చేసినాము.

5) అందులకు మరియు వికలాంగులకు వృద్ధులకు చేయూతనిచ్చి సహాయము చేసినాము.

6) మాల ధరించిన శివ స్వాములకు ప్రత్యేకంగా ఫలాలను అందించినాము.

7) ఆలయ ప్రాంగణంలో బేబీ ఫీడింగ్ సెంటర్ల ను కూడా ఏర్పాటు చేసినాము.

ఈ ఏడు సేవలను భక్తుల కోసం మా టెస్ట్ ద్వారా అందిస్తున్నాము అని మాట్లాడినారు ఇట్టి కార్యక్రమంలో మా ట్రస్ట్ సభ్యులు. తేలు శ్రీనివాస్, కనపర్తి విగ్నేష్,ఎం రాజేందర్ గౌడ్, వాక కళ్యాణ్ చక్రవర్తి,జనగం శ్రీనివాస్,బండారి వీరబాబు, సిద్ధ రామ్మూర్తి,ప్రకాష్. ఇట్టి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనాము.

# అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రత..





**- నిరంతరం సిబ్బందికి వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు చేస్తూ భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా,ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 08 (అక్షరం న్యూస్):** మహాశివరాత్రి జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ,క్యూ లైనలో ఉన్న భక్తులకు తో మాట్లాడుతూ వారికి ఇబ్బందులు ఉంటే సిబ్బందితో మాట్లాడుతూ సులభంగా దర్శనం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.జాతరకు తరలివచ్చే వందలాది వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

**సీసీ కెమెరాల నిఘా నీడలో మహాశివరాత్రి జాతర..**

శివరాత్రి జాతర సందర్భంగా దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సుమారు 200 సీసీ కెమెరాలు మరియు పట్టణ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిత్యం పర్యవేక్షణ చేస్తూ అవాంతరాలు జరిగిన ప్రదేశాలలో ,ట్రాఫిక్ అంతరాయం ఉన్న ప్రాంతాల్లో ఉన్న సిబ్బందికి సెట్ కమ్యూనికేషన్వారా సూచనలు చేస్తూ ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడాలి

**- ఉచిత ఉపాధి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో జిఎం**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 08 అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ సి ఎస్ ఆర్ నిధులతో ఇచ్చినటువంటి ఈ ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలపడాలని ఏ.పి.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత క్రింద సి.ఎస్.ఆర్ నిధులతో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మగ్గం డిజైనింగ్, టెక్స్ టైల్, ఫ్యాబ్రిక్ డైయింగ్ ఉచిత ఉపాధి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం స్థానిక ఎం.వి.టి.సి కార్యాలయంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఏ జిఎం హాజరై మాట్లాడారు ప్రభావిత గ్రామాల యువత కు మగ్గం, టెక్స్ టైల్ డైయింగ్, కూరగాయల,పండ్లకు సంబంధించిన ఆర్గానిక్ కల్టివేషన్, చిల్లి మరియు టర్మరిక్ గ్రైండింగ్ మిషన్స్ విభాగాల్లో ఉచితంగా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది, ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్నటువంటి వివిధ విభాగాల్లో సి. ఎస్.ఆర్ నిధులతో ఇచ్చినటువంటి ఈ ఉపాధి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళ లకు సర్టిఫికెట్స్ అందజేశారు. సింగరేణి సంస్థ వివిధ నిధులతో పరిసర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఎన్నో రకాల పర్యావరణహిత, సామాజిక మరియు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సీతారామం,ఎస్. ఓ.టు.జి.ఎం డి.బైద్య, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్. సి. రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎం.వి.టీ.సీ మేనేజర్ మల్లన్న, కె .వి. కె డాక్టర్ ఎ. ఆర్.రెడ్డి, డాక్టర్ . విజయ బ్యాంక్ ఏ.జి.ఎం జై ప్రకాష్ లతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**- మహిళా ఉద్యోగులందరికీ స్వీట్స్ వాటర్ బాటిల్ పంపిణీ చేసిన జిఎం చింతల శ్రీనివాస్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రామగుండం ఏరియా 1 జియం కార్యాలయంలో సివిక్ పనులు నిర్వహిస్తున్న సివిల్ డిపార్ట్ మెంట్ మహిళా ఉద్యోగులందరికీ ఆర్జి.-1 జియం చింతల శ్రీనివాస్ స్వీట్ పాకెట్స్,వాటర్ బాటిల్స్ పంపిణి చేసారు. అదే విధంగా సివిల్ డిపార్ట్ మెంట్ విభాగంలో పని చేస్తున్న అందరు మహిళా ఉద్యోగులస్తులందరికి, ఏరియా హాస్పటల్ లో కూడా ఆయా అధికారులు స్వీట్స్ పాకెట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జియం మాట్లడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెల 08 తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం వెనుకాల ఒక చారిత్రాత్మకమైన సంఘటన నేపథ్యంలో 1975వ సంవత్సరంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించిందని ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం (థీమ్)తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని 'గతాన్ని వేడుక చేసుకోవడం, భవిష్యత్తుకు ప్రణాళికలు రచించుకోవడం' అని మొదటి థీమ్ను నిర్ణయించిందని ఈ సందర్భంగా ప్రతి ఒక్క మహిళా కష్ట పడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని,పస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్నీ రంగాలలో రాణిస్తున్నారని వారికీ మహిళా దినోత్సవం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో యస్.ఓ.టు జియం రాంమోహన్, ఎజియం సివిల్ నాగేశ్వరరావు,ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్,సర్వే అధికారి ప్రభాకర్, అధికారులు దుర్గ ప్రసాద్,శ్రీనివాస్, వసంత్ కుమార్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు మార్చి 12 వరకు పొడిగింపు

**- కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్**

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -08 అక్షరం న్యూస్:** స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు మార్చి 12 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు నేరుగా వచ్చి మార్చి 12లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షలకు మించరాదని, దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధృవపత్రాలు ఆధార్ కార్డ్, ఫొటోలతో దరఖాస్తు చేయాలని, అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878 - 2268686 లో, బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయ ఆఫీసు వెళల్లో సంప్రదించాలని, మార్చి 9, 10 వ తేదీలలో సెలవు దినాలలో సైతం దరఖాస్తులు తీసుకోబడతాయని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

## కల్వచర్ల శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు



**రామగిరి మండలం/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:**(సుప్రసిద్ధ పురాతన కల్వచర్ల ఉమ మహేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. శుక్రవారం మహాశివరాత్రి పురస్కరించుకొని వేకువజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారు జాము నుండే స్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు స్వామిని దర్శించుకొని మహాశివుడికి పాలాభిషేకం నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు



**కరీంనగర్/సైదాపూర్,మార్చి08(అక్షరం న్యూస్):** మండలంలోని ఎక్లాస్ పూర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆకునూర్, బొమ్మకల్ పలు ఆలయాల్లో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎక్లాస్పుర్ లో అధ్యక్షుడు నర్సింగోజు శ్రీ, నివాస్,ఉపాధ్యక్షుడు విశ్వపతి జగన్,కార్యదర్శి విశ్వపతి మురళీ,గౌరవ ఉపాధ్యక్షుడు నర్సింగోజు లక్ష్మీ నారాయణ, కమిటీ సభ్యులువిశ్వపతీ రవిందర్,నర్సింగోజు సురేష్, కందూకూరి నిరంజన్, కురెల్లచంద్ర కళ,విశ్వపతి భారతవ్వ,పెద్దోజు రాజేశ్వరి, పూజరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:** గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని మార్కండేయ శివాలయంలో శుక్రవారం గోదావరిఖని వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రాఘవాచారి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ శివాలయం ట్రస్ట్ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, సీనియర్ పాత్రికేయులు సిరిమల్ల మధు,బండ రాము గౌడ్, మాజీ కార్పొరేటర్ సాంబమూర్తి ఉమాదేవి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి నీకు వందనం...



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోదావరఖని నృత్యఖని అర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో తల్లి నీకు వందనం..ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి.చిన్నారుల తల్లులకు పాదపూజ చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.మహిళా దినోత్సవం, మహిళల ఔన్నత్యం,సంస్కృతి సాంప్రదాయలపై విద్యార్థినిలకు చిన్ననాటి నుండే వివరించాలని,దేశ అభివృద్ది లో మహిళల పాత్రను నిర్వాహకులు గుమ్మడి ఉజ్వల వివరించారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లితండ్రులు,తదితరులు పాల్గోన్నారు.

# జనగామ శ్రీ త్రిలింగేశ్వర ఆలయం కోదండ రామాలయంలోని శివాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని జనగామ శ్రీ త్రీ లింగేశ్వర రాజా రాజేశ్వర స్వామి ఆలయంతో పాటు గోదావరిఖని కోదండ రామాలయం,ఐబి కాలని శివాలయం,అంతర్గాం మండలం బుగ్గ రామలింగేశ్వర స్వామి ని శుక్రవారం రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం ఎస్ ఠాకూర్,కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పరమశివుడి అనుగ్రహంతో రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రామగుండంకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పరమేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని శివుడి కి ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని జనగామ శ్రీ త్రిలింగేశ్వర రాజరాజేశ్వర స్వామి ఆలయం తో పాటు గోదావరిఖని కోదండ రామాలయం, ఐబి కాలని శివాలయం,అంతర్గాం మండలం బుగ్గ రామలింగేశ్వర స్వామి ని ఎంఎస్ ఠాకూర్ మనాలి,కుటుంబ సభ్యుల తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించిన రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో పాటు



ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం అంతా శివనామస్మరణతో మారుమ్రోగింది....!



**- మహాశివరాత్రి జాతర సందర్భంగా కిక్కిరిసిన వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణం.**
**- వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసిన ప్రభుత్వ విప్ప వేములవాడ ఎమ్మెల్యే ఆది.**
**- శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టది అంటున్న భక్తులు.**
**- నేటితో శివ స్వాముల మాల విరమణ సందర్భంగా గర్భాలయంలో శివ స్వాములతో అభిషేకాలు.**
**- శివరాత్రిని పురస్కరించుకొని మీ అక్షరం తెలుగు దినపత్రిక స్పెషల్ స్టోరీ**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 08 (అక్షరం న్యూస్): ప్రసిద్ధి గాంచిన వేములవాడ దేవాలయం. తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామంలో వెలిసిన శ్రీరాజరాజేశ్వరుడి దేవాలయం పురాతన- ప్రసిద్ధి చెందిన శివాలయాల్లో ఒకటి. ఈ దేవాలయం నిర్మాణ వైభవం, ఆధ్యాత్మిక పవిత్రత పరంగా ప్రత్యేక ప్రస్తావనకు అర్హమైనది.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ శివాలయాలలో ఒకటైన వేములవాడ ఈశ్వర ఆలయంలో నీల లోహిత శివలింగం రూపంలో ఉన్న రాజ రాజేశ్వరుడు భక్తుల కోరికలను నెరవేర్చడంలో తన అనంతమైన దయకు ప్రసిద్ధి చెందాడు.

ప్రధాన ఆలయ సముదాయంలోని రెండు వైష్ణవ ఆలయాలు, శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం, శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం ఉన్నందున ఈ క్షేత్రాన్ని 'దక్షిణ కాశి' అని పిలుస్తారు. అంతేకాదు.... "హరిహర క్షేత్రం" అని కూడా పిలుస్తారు. ఆలయ స్థలపురాణం ప్రకారం, భవిష్యోత్తర పురాణం ప్రకారం, సూర్యభగవానుడు ఇక్కడ పూజించడం ద్వారా వైకల్యం నుండి కోలుకున్నాడు. అందువల్ల ఈ క్షేత్రాన్ని "భాస్కర క్షేత్రం" అని పిలుస్తారు. ఇంద్రుడు- అష్టదిక్పాలక రాజు, పుణ్యక్షేత్రం ప్రధాన దేవత అయిన శ్రీ రాజ రాజేశ్వరుడిని భక్తితో పూజించడం ద్వారా బ్రహ్మహత్య దోషం నుండి తనను తాను శుద్ధి చేసుకున్నాడు. క్రీ.శ 750 నుండి 973 వరకు ఈ ఆలయాన్ని రాజా నరేంద్రుడు నిర్మించాడని చెబుతారు. రాజా నరేంద్రుడు అర్జునుడి మనవడు, మునిపుత్రుడిని ప్రమాదవశాత్తూ చంపడం వల్ల కుష్టువ్యాధిని నయం చేయడమే కాకుండా, ధర్మగుండంలో స్నానం చేయడంతో పాటు శ్రీ రాజ రాజేశ్వర స్వామిని, శ్రీ రాజ రాజేశ్వరీ దేవిని కూడా దర్శనం చేసుకుని, ఆలయాన్ని నిర్మించి 'శివలింగం' ప్రతిష్ఠించమని ఆశీస్సులు పొందారు.









అలా వేములవాడ రాజరాజేశ్వరుడు వెలిసి భక్తుల కోర్కెలను తీర్చుతున్నాడు.

# పది పరీక్షల్లో మైనార్టీ గురుకుల విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించాలి





**- గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా కిట్ వితరణ**
**- ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం తేలిక**
**- విద్యార్థులను పది పరీక్షలపై అవగాహన కల్పించిన జి.ఐ.ఓ కొత్తగూడెం అధ్యక్షురాలు : ఆయేషా**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.08/ అక్షరం న్యూస్:** రానున్న పదవ తరగతి పరీక్షల్లో మైనార్టీ గురుకుల విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించాలని గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ కొత్తగూడెం శాఖ అధ్యక్షురాలు అయేషా అన్నారు. కొత్తగూడెం మైనార్టీ గురుకుల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలనే అంశంపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అయేషా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలంటే స్వయం ప్రణాళిక పాఠ్యాంశ పునశ్చరణతో పాటు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం తేలికఅని, రానున్న పదవ తరగతి పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే అంశంపై ప్రేరణ తరగతు లు, భవిష్యత్తు మార్గదర్శక తరగతులను నిర్వహించాలన్నారు. అనంతరం రంజాన్ మాసం విశిష్టతను విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ ల కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ నబీబి, జమాఅత్ ఇస్లామీ హింద్ మహిళా విభాగం కొత్తగూడెం, ఉపాధ్యక్షురాలు షహనాజ్, జి ఐ ఓ ఆర్గనైజర్ కుల్సుమ్, పాఠశాల ఉపాధ్యాయులు గౌతమి, వార్డెన్ రిజ్వానా, జినీరా, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

**- మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో..**
**- పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి పిలుపు.**

**మార్చి 8/అక్షరం న్యూస్:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినం. ఈ రోజు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా మహిళాలోకం ఉప్పెనలా కదిలి ఉద్యమించిన రోజు. బానిస బతుకులు,వెట్టిచాకిరి ఇంకెన్నాళ్ళని ప్రశ్నలు కొడవళ్ళెత్తిన రోజు. అమెరికా న్యూయార్క్లోని పరిశ్రమల్లో పని చేసే మహిళా కార్మికులు పోరాడి హక్కులు సాధించుకున్న రోజు. కదన రంగాన దూకి లాఠీలకు,తూటాలకు ఎదురొడ్డి -విరత్వంతో విజయపతాకం ఎగరేసిన రోజు. అందుకే ప్రపంచ మహిళా లోకానికి "మార్చి 8" ఉద్యమాల కరదీపిక అయింది. పోరాట స్ఫూర్తిగా నిలిచిందన్నారు. సమాజంలో సగభాగమైన మహిళల హక్కుల కోసం, సమానత్వ సాధన కోసం,లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడాల్సిన కర్తవ్యాన్ని కొనసాగించాలని గుర్తు చేసే రోజు ఈ మార్చి 8. మనువాదాన్ని,మతోన్మాదాన్ని మరింతగా బలోపేతం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలి. ఈ తరుణంలో మహిళా సోదరీమణులంతా ఐక్యమై మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలను




నిరసిస్తూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని కొనసాగిస్తూ బలమైన మహిళా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు మార్త రాములు, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు మార్తా రాధ,ప్రజాపంథా జిల్లా నాయకులు కల్పన, మంద సత్తక్క, ఉడుత సుగుణ, లైసెట్టి లావణ్య, నాంపల్లి పోచక్క, లైసెట్టి రజిత, సుభద్ర, మానస, భాగ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కుల రక్షణకై నిలబడుదాం

**- పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం.**
**- మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని. హిందుత్వ భావజాల వ్యతిరేక దినంగా పాటిద్దాం.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:** అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల పోరాట దినాన్ని పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి, పి ఓ డబ్ల్యు, ప్రగతిశీల మహిళా సంఘం పెద్దపెల్లి జిల్లా రెండు మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాంనగర్ ఏరియా ప్రాంతంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఏ.ప్రసన్న,పెద్దపల్లి జిల్లా నాయకురాలు మడిపెల్లి కళావతి,ఐఎఫ్టియు. రాష్ట్ర ఉపాధ్యక్షులు. %ఎ%. విశ్వనాథ్. ఏ ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర నాయకులు ఏ.రాములు మాట్లాడుతు మహిళా దినమంటే సంబరాలు ఉత్సవాలు జరుపుకోవడం కాదు ముగ్గుల పోటీలు ఆటల పోటీలునిర్వహించడం కాదు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించి నేటికీ 114 సంవత్సరాలు అయింది తమపై జరుగుతున్న శ్రమదోపిడికి వ్యతిరేకంగా మెరుగైన కనీస సౌకర్యాల కోసం మహిళలు మీటింగులు పెట్టుకునే హక్కు కోసం పురుషులతో పాటు యూనియన్ లో కూడా భాగస్వామ్యం కల్పించాలని. ఓటు హక్కు కావాలని నిలదీస్తూ పోరాటాలు త్యాగాలు చేస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని వేతన ఒప్పందాలను తాత్కాలికమైన సమస్యలను సాధించుకోవడం జరిగిందన్నారు.
అమెరికా, రష్యా,యూరప్ లో వారు చేసిన సాధారణ పోరాటాలకు,సాంకేతికంగానే,మార్చి 8 న అంతర్జాతీయంగా ప్రతి ఏటా పోరాట స్ఫూర్తితో జరపాలని 1910.లో డెన్మార్క్ రాజధాని కోపెన్హాగెన్లో నిర్వహించిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు సదస్సులో




ఏకగ్రీవంగా అంగీకరించారు. అప్పటినుండి మార్చి 8న. అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినంగా హక్కుల సాధన కోసం అనేక దేశాల్లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.
మనవాద బ్రాహ్మణయ మతోన్మాదం మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాచే పితృస్వామ్యా భావజాలాన్ని బలోపేతం చేసే మోడీ మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర భారతావని లో మహిళలు సంపూర్ణమైన రాజకీయ హార్దిక స్వయం నిర్ణయాధికారాన్ని సాధించ లేక పోయారని అన్నారు. మన దేశంలో మహిళా రైతులు పంటలు పండిస్తున్నా రని వారు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లేక మహిళా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రని అన్నారు. నిత్యం మహిళలపై జరుగుతున్న హింస దాడులు అత్యాచారాలు హత్యల వ్యతిరేకంగా మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకం గా మహిళలు ఉద్యమించాలని,మహిళ హక్కుల రక్షణకై నిలబడాలని పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా నాయకురాలు బి.వాణి,మాధవి,శ్రీవాణి,ఆకుల. లక్ష్మి, జిల్లా కన్వీనర్ ఆకుల ప్రసన్న ఏ.ఐ.ఎఫ్.టి యు నాయకులు. టి రత్నకుమార్,ఎం రాయమల్లు,బి.యాకన్న, ఎం.రామస్వామి,కుమార్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిది







**- ప్రముఖ అమృత ముల్టిస్పెషాలిటి హాస్పిటల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**
**- అమృత హాస్పిటల్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన షిటీం ఎస్.ఐ : రమాదేవి**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.08/ అక్షరం న్యూస్ :** నేటి సమాజంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిదని, పుట్టుక దగ్గర నుంచి మరణం వరకూ మహిళలు చేపట్టలేని బాధ్యత అంటూ ఏదీ లేదని షి.టీం ఎస్.ఐ రమాదేవి ,డెంటల్ సర్జన్ డా.కవిత ,షుగర్ వ్యాధి నిపుణులు డా.జయ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పట్టణ గణేష్ టెంపుల్ ఏరియాలోని ప్రముఖ అమృత ముల్టిస్పెషలిటి హాస్పిటల్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన షి.టీం ఎస్.ఐ రమాదేవి ,డెంటల్ సర్జన్ డా.కవిత ,షుగర్ వ్యాధి నిపుణులు డా.జయ మాట్లాడుతూ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ దూసుకుపోతూ మహిళా శక్తిని చాటి చెపుతున్నారన్నారు. ఏ సమాజం, ఏ సంస్కృతి ఏ జాతి స్త్రీకి సమున్నత స్థానం కల్పిస్తుందో ఆ సమాజం, ఆ సంస్కృతి ఆ జాతి అభివృద్ధి పథంలో ముందుంటుంది. ఏ సమాజం, ఏ సంస్కృతి ఏ జాతి అయితే ఈ విషయంలో వెనుకడుగు వేస్తుందో ఆ జాతి అభివృద్ధిని సాధించలేక ప్రగతిపథంలో వెనుకబడే ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ముఖ్యఅతిథిగా హాజరైన షి టీం ఎస్.ఐ రామదేవిని అమృత హాస్పిటల్ డాక్టర్లు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.బాబూరావు యం.డి చెస్ట్ వైద్య నిపుణులు. బాబురావు , సాయి, వెంకటేశ్ , గోపి హాస్పిటల్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహించిన సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 8/ అక్షరం న్యూస్ :**141 బెటాలియన్ సిఆర్ పిఎఫ్ భద్రచలం, తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ. భద్రాచలంలో ఈ సిఆర్పిఎఫ్ బెటాలియన్ సబ్ యూనిట్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించింది. పిఎస్ భద్రాచలం పరిధిలోని పాఠశాల విద్యార్థుల మధ్య. ఎస్ హెచ్. రితేష్ ఠాకూర్, 141 బెటాలియన్, సిఆర్ పిఎఫ్ కమాండెంట్, ఎంపిహెచ్ డబ్ల్యు (ఫిమేల్) ట్రైబల్ ట్రైనింగ్ స్కూల్ (ఎఎన్ఎమ్ నర్సింగ్ స్కూల్) ప్రిన్సిపాల్ తో పాటు, అధికారులు, 141 బెటాలియన్ సిఆర్పి ఎఫ్ చెందిన పురుషులు,చుట్టుపక్కల ప్రాంతాలలోని పాఠశాల విద్యార్థులు కబడ్డీ టోర్నమెంట్ ముగింపు వేడుకలను భద్రాచలం లో సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్. క్యాంపులో నిర్వహించారు భద్రాచలంలోని ఎంపీహెచ్ డబ్ల్యూ (మహిళ) గిరిజన శిక్షణ పాఠశాల (ఏఎన్ఎం నర్సింగ్ స్కూల్) జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నాయి. ఈ మ్యాచ్ని అన్న నర్సింగ్ జట్టు గెలుపొందింది, కమాండెంట్- 141 బిఎన్ జట్ల విజేత,రన్నర్లకు ట్రోఫీలు, బహుమతులు ,సర్టిఫికేట్లను పంపిణీ చేసింది. గెలిచిన జట్టు సభ్యులందరితో సంభాషించారు. అతను సి ఆర్ పి ఎఫ్ యొక్క ప్రాముఖ్యత, నమోదు గురించి కూడా వివరించాడు.




## పరమ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 8/అక్షరం న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా కేసముద్రం మండలం దన్నసరి గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో,అదేవిధంగా కాట్రపల్లి గ్రామంలోని శివ కోటేశ్వర ఆలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ శుక్రవారం నాడు పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని శివుని కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,టిపిసిసి సభ్యులు దస్రు నాయక్,బండారు వెంకన్న,బట్టు శీను,తరాల వీరేష్ యాదవ్,చిన్న వెంకన్న,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామికి ఆహ్వానం



**ఓదెల పెద్దపల్లి మార్చి 08(అక్షరం న్యూస్):** శుక్రవారం ఓదెల శ్రీ బ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి మహాశివరాత్రి పురస్కరించుకొని విచ్చేసిన తెలంగాణ ఉద్యమ నాయకులు , చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కి స్వాగతం పలికి ఈనెల 12న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు రావాలని ఆహ్వాన పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని తెలంగాణ ఉద్యమం చేసిన ఒక్క వ్యక్తి కూడా గుర్తించని అప్పటి కేసీఆర్ అందర్నీ పక్కకు పెట్టి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తులను పదవులు ఇచ్చారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా ఉద్యమకారులకు న్యాయం చేస్తారని తప్పకుండా వారి దృష్టికి తీసుకెళ్లి ఉద్యమకారులు అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో అంత్యక్రియలు

**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 08 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన ఒంటరి మహిళా కామెర శాంతమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించింది. శాంతమ్మకు భర్త కొన్ని సంవత్సరాల క్రితమే మరణించగా పిల్లలు కూడా లేకపోవడంతో ఒంటరిగా బ్రతుకుతూ కూలీనాలీ చేసుకుంటూ ఇన్నిరోజులు జీవితాన్ని గడిపింది,కాగా గత కొన్ని రోజులుగా అనారోగ్యం బారిన పడి చూసుకునే వారు లేకపోవడంతో ఆరోగ్యం క్షీణించి గురువారం రాత్రి మృతి చెందింది. నిండు మానవత్వం చాటుకున్న పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్ అన్ని తనై సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. శాంతమ్మ నేతకాని కులస్తురాలు కావడంతో అంత్యక్రియలకు తన ఉదారస్వబావంతో మానవత్వం చాటుకుని పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎంపిటిసి రమేష్ కు గ్రామానికి చెందిన నేతకాని కులస్తులు, పలు కుల సంఘాలు ప్రజలు,మన్నెంపల్లి గ్రామ నేతకాని కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మన్నెంపల్లి గ్రామ నేతకానీ కుల సంఘం సభ్యులు దుర్గం మదునయ్య , జేజేల సంపత్ , దుర్గం జంపయ్య ,కామెర చంద్రయ్య , గోల్లె చంద్రయ్య ,కామెర సంపత్ , మరియు తూముల బాస్కర్ , సానగొండ స్వామి మరియు పొలంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



## టీచర్ కాలనిలో మహిళ దినోత్సవం నిర్వహణ



**మద్నూర్ /మార్చ్ 08(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలోని టీచర్ కాలనిలో ఉపాధ్యాయురాలు జ్యోతి బాయి వాగ్మారె నివాసం లో మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం మార్చ్ 08 నాడు కాలనీ మహిళలు సంయుక్తంగా కలిసి మెలిసి మహిళ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం రోజున జ్యోతి వాగ్మారె ఇంట్లో మహిళలు మహిళ దినోత్సవం యొక్క విశిష్టత, మహిళలు ఆడుకునే చిన్న పాటి ఆటపోటీలు, భక్తి పాఠాలు నిర్వహించి ఒకరికి ఒక్కరు తీపి పదార్థాలు తినిపించి మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగింది. స్థానిక ఎంపీటీసి సంగీత కుషాల్ తోటి మహిళలకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఆటపోటిలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు ఉపాధ్యాయురాలు జ్యోతి వాగ్మారె ( పి. ఆర్టీ. యు. మహిళ అధ్యక్షురాలు ) బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీచర్ కాలనీ అనిత, కల్పనా, అనురాధ, సవిత, సంగీత, చంప బాయి, విజయ, తదితర మహిళలు పాల్గొన్నారు.

## శివ గట్టు మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/పెద్దపల్లి మార్చి08(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన శివగట్టు మల్లికార్జున స్వామి ఆలయాన్ని శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అనంతరం అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కోసం ఎంజిఎన్ఆర్ఐ ఈజీఎస్ నిధులు దాదాపు 5 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి నాయకులు బైరి రవి పల్లె రామరాజు గట్టు యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచులు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 8/ అక్షరం న్యూస్ :** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాచలంలోని రామాలయం ఈవో రమాదేవి మేడమ్ కి అలాగే ప్రముఖ వైద్యురాలు అయినటువంటి సరోజినీ హాస్పిటల్ డాక్టర్ సరోజినీ మేడం కి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు ఎస్కే మస్తాన్ మాట్లాడుతూ నేడు మారుతున్న సమాజంలో మహిళలు కూడా ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాగే అన్ని రంగాల్లో కూడా మహిళలు ముందంజ వేస్తున్నారని కొనియాడారు. ఈరోజు ఆకాశమే హద్దుగా మహిళలు ఎదుగుతున్నారని అన్నారు. సృష్టికి మూలం స్త్రీ ఇంటికి దీపం ఇల్లాలు అని అన్నట్టుగా అక్కగా చెల్లిగా తల్లిగా గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తూనే అటు ఉద్యోగాలు చేస్తూ సైంటిస్టులుగా ఇంకా ఎన్నో బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందడుగులు వేస్తున్నారు. అలాంటి ఆడవాళ్లను గౌరవించుకోవడం మన సాంప్రదాయం. కాబట్టి మహిళలు ముందు ముందు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని కోరారు అన్ని దేశాల్లోనూ భారతదేశంలోనే స్త్రీలను అత్యధికంగా గౌరవిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు మస్తాన్ ,ఉస్మాన్, ఖలీల్,బాబాజీ, అమీర్, బి ఆర్ ఎస్ మైనార్టీ అధ్యక్షులు సాదిక్ పాషా, సురేష్,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్పు, నేర్పు స్త్రీకి మాత్రమే సాధ్యం

- పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి
- ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 8/ అక్షరం న్యూస్ :** ఓర్పు నేర్పు స్త్రీకి మాత్రమే సాధ్యమని భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. శుక్రవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అయిదవ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలలో రోజురోజుకి చైతన్యం రెట్టింపు అవుతుందని వెనకట కాలం లాగా సమస్యను చూసి భయపడి పారిపోవడం లేదని సమస్యలకి ఎదురింటి పోరాటం అలమరుచుకున్నారని ఆమె అన్నారు. మహిళలకు రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక రకాల చట్టాలను చేస్తుందని ఆ చట్టాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె సందర్భంగా కోరారు. మహిళల సమస్యలపై పోలీస్ స్టేషన్ కి వస్తే ఏదో తప్పు చేసినట్టుగా బాధపడాల్సిన అవసరం లేదని మహిళల కోసం అన్ని విధాల సహకరించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ సదస్సుకి మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐదువ జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి డి అశ్వితలు మాట్లాడుతూ ఆనాడు 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ మగవాళ్ళతో పాటు సమానంగా 8 గంటల పని చేస్తున్న తమకు సమాన హక్కులు కల్పించాలని ఓటు హక్కు ఇవ్వాలని కోరుతూ చేసిన అనేక పోరాటాలు త్యాగాలు బలిదానాల ఫలితంగా వచ్చిన హక్కులను నేటి మహిళలు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఆనాడు పోరాడిన మహిళల త్యాగానికి గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. నేటి సమాజంలో కూడా ఇంకా మహిళలు వివక్షత ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందా అని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘం సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి అధ్యక్షత వహించగా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు జీవనజ్యోతి మచ్చ రమాదేవి సీనియర్ నాయకురాలు ఝాన్సీ ఎం సుబ్బలక్ష్మి విజయలక్ష్మి హేమలత బేగం రుక్మిణి జి రాధా తమ కమిటీ సభ్యులు కే రమణ జి నాగలక్ష్మి చోటమ్మ డి నాగలక్ష్మి నూకరత్నం కోమల సిహెచ్ హేమావతి పి లక్ష్మీకాంత వైపూర్ణ గంగ కుమారి సుధా తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సరోజనమ్మకు సన్మానం

- మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి 10 కేజీల పంచదార రెండు కేజీల టీ పొడి వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 8 /అక్షరం న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్లో ఉన్నటువంటి మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు మాతృమూర్తి సరోజమ్మకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ నేడు సమాజంలో కడుపున పుట్టిన వారే కాదు పొమ్మంటే తనకు ఏమీ కానీ అభాగ్యులను అక్కున చేర్చుకొని అహర్నిశలు శ్రమిస్తుంది సరోజనమ్మ. వృద్ధాప్యంలో ఉన్న ఎందరో అనాధలకు మాతృమూర్తిగా మారి పరిచర్యలు చేస్తున్న గొప్ప మానవతావాది మాతృమూర్తి సరోజినమ్మ.అలాగే ఆశ్రమానికి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 కేజీల పంచదార రెండు కేజీల టీ పొడిని అందజేయడం జరిగినది. వృద్ధాశ్రమంలో దాదాపు 170 మంది వృద్ధులు అనాధలు ఉన్నారని దాతలు అందరూ ముందుకు వచ్చి వృద్ధాశ్రమానికి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల.మురళి సభ్యులుచోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, బూరం.నవీన్ , బి.సాయి కుమార్, వంశీ , వాసు , పూర్ణ ,ఆశ్రమ నిర్వాహకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్,సైదాపూర్,మార్చి08(అక్షరం న్యూస్):** మహా శివరాత్రి సందర్భంగా బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలోని ఎక్లాస్పూర్ లోని స్వయంభు వెలసిన శ్రీ ఉమా నిరంజన్ స్వామి,ఆకునూర్ శివాలయం బోమ్మకల్ రాజరాజేశ్వర ఆలయాల్లో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.మంత్రిపొన్నం ప్రభాకర్ కి ఆయ గ్రామాల్లో ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఇక్కడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్,కొండల్ రెడ్డి,కిష్టయ్య వెంకటేశం,మల్లన్న,రవీందర్,రాజు,ప్రేమ్ కుమార్,రఘు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు..




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 8/అక్షరం న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ మహిళా సమాఖ్య ( ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం భాస్కరరావు భవన్లో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి మడికొండ ఓదెమ్మ మాట్లాడుతూ "ఆడదంటే అబల కాదు సబల అని నిరూపించి మహిళా హక్కుల పోరాటాలకు స్ఫూర్తినింపిన మహిళా దినోత్సవం నేడు అని,ఆ స్ఫూర్తిని ఎత్తిపడుతూ హక్కులను సాధించుకుందామని తెలియజేస్తూ నారీ లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళల హక్కుల కోసం దేశంలో అనేకమంది వీర మహిళలు అనేక పోరాటాలు జరిపారని అలాంటి వారి స్ఫూర్తితో మున్ముందు ఆడవారిపై సమాజంలో జరిగే చెడుపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.దేశంలో ఝాన్సీ రాణి ,సరోజినీ నాయుడు ,ఇందిరాగాంధీ లాంటి అనేకమంది మహిళలు ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు . మహిళలకు 33% రిజర్వేషన్ల చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా ప్రజాసంఘాల నాయకులతో పాటు ఎన్ఎఫ్ఐడబ్ల్యూ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ కల్పించకుండా మహిళలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు అంతేకాకుండా దేశంలో కానీ రాష్ట్రంలో కానీ మహిళలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని రూపుమాపడానికి పటిష్టమైన భద్రత తీసుకొచ్చి వారిని కాపాడాలని, అంతేకాకుండా అనేక కార్పొరేట్ కంపెనీలు మహిళలను ఒక విలాస వస్తువులుగా చూపి చేస్తున్నటువంటి అడ్వర్టైజ్మెంట్ ల పైన చర్యలు తీసుకొని మున్ముందు మహిళలను విలాస వస్తువులుగా చూపిస్తూ చేసే అడ్వర్టైజ్మెంట్ లపై ఆంక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికార ప్రాంతం ఊదరగొడుతుంది తప్ప దాంట్లో ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 33 శాతం రిజర్వేషన్ల అమలు చేయడంతో పాటు స్వశక్తిగా వ్యాపారాలు చేసుకున్న మహిళలకు కనీసం 10 లక్షల రుణాన్ని ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ నగర అధ్యక్ష కార్యదర్శులు కలవేన విజయలక్ష్మి, ఆసాల రమ, నాయకురాలు రేణుక, లక్ష్మీ, రాజమ్మ తో పాటు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, నగర కార్యదర్శి కే కనకరాజ్, మల్లయ్య,మార్కపురి సూర్య, పడాల కనకరాజ్ , తాళ్లపల్లి సురేందర్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 8/ అక్షరం న్యూస్ :** ధరణి ఫౌండేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు భద్రాద్రి క్రికెట్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి , ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి, ప్రముఖ వైద్యులు అక్కినేని లోకేష్ , రూప ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత మహాలక్ష్మి ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలు, మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే సమాజం ఇంకా మంచి రేపటి పౌరులని పొందగలదు అని, అన్ని రంగాలలో అమ్మాయిలు కూడా మంచిగా రానిస్తున్నారు అని, అది హర్షించదగ్గ విషయం అని ఇదేవిధంగా మన జిల్లా పేరు ప్రఖ్యాతులు దేశం అంత మారు మ్రాగేలా కృషి చేయమని దానికి అందరి సహకారం ఉంటుంది అని తెలిపారు. ధరణి ఫౌండేషన్ వారికీ ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు ఇంకా మంచి సేవ కార్యక్రమాలు జరపాలి అని సూచించారు, ప్రముఖ వైద్యులు అక్కినేని లోకేష్ మాట్లాడుతూ ధరణి ఫౌండేషన్ చేసే సేవ కార్యక్రమాలలో భవిష్యత్ లో మా సహకారం కూడా ఉంటుంది అని తెలిపారు. అండర్ 17 క్రికెట్ కి సెలెక్ట్ అయినా వైష్ణవి, భాగ్య శ్రీ లను శాలువా తో సన్మానించారు. మార్షల్ ఆర్ట్స్ , క్లాసికల్ నృత్యం లో ప్రతిభ కనపరచిన హాసిని ని సన్మానించారు. క్రీడలలో వారి ప్రతిభను గుర్తించి భవితరాలకు బాట వేస్తున్న వారి తల్లితండ్రులను , క్రికెట్ కోచ్ సుబ్రహ్మణ్యంని, కరాటే కోచ్ ముత్తు తేజని మెమెంటోలతో అభినందించారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధరణి ఫౌండేషన్ ఫౌండర్ కనగాల చైతన్య కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూ లైఫ్ చిల్డ్రన్ హోమ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం..





- వివిధ రంగాలలో సేవ చేస్తున్న మహిళలకు సన్మానం..

**ఖమ్మం/వైరా మార్చి 8 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలోని న్యూ లైఫ్ చిల్డ్రన్ హోమ్ సంస్థ నిర్వాహకులు కొరకప్పు సుధా లాజరస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కౌన్సిలర్ దారేల్లి పవిత్రా కుమారి, న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హోమ్ సంస్థ నిర్వాహకులు కొరకొప్పు సుధా లాజరస్, డైరెక్టర్ కొరకొప్పు లాజరస్ మాట్లాడుతూ కుటుంబం, సమాజంలో మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, చదువులు, ఉద్యోగాలు, రాజకియాలు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురుషులతో సమానంగా స్త్రీలు కూడా రాణిస్తున్నారని అన్నారు. స్త్రీలు లేనిదే సమాజం లేదని, అమ్మ వడే బిడ్డలకు మొదటి బడి అని, స్త్రీలు చదువుకుంటే తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలరని అన్నారు. అనంతరం వివిధ రంగాలలో సేవ చేస్తున్న మహిళలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, గ్రామ దీపికలు, గ్రామ సేవకులు, వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికల సంఘం అధ్యక్షురాలు భారతి, గ్రామ దీపిక లీల, ఆశా వర్కర్లు హైమావతి, పావని, అంగన్వాడి టీచర్లు సుజాత, మహబూబీ, మనీ, సలోమి, హెప్సీబా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# 11న ముఖ్యమంత్రి పర్యటన ఖరారు



- మిధుల స్టేడియం వద్ద సమీక్ష సమావేశం
- 3000 మంది సమక్షంలో ఇంద్రమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం /మార్చి 8 /అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచల పర్యటన అధికారికంగా ఖరారైంది. 11 వ తారీకు ఉదయం తొమ్మిది గంటలకు భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మిధున స్టేడియం వద్ద 3000మంది లబ్ధిదారుల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం అధికారులతో రామాలయ అభివృద్ధి సీతారామ సాగర్ ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు రామాలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ తో దేవాదాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని ఉత్తర్వులు అందాయి. రామాల అభివృద్ధితో పాటు భద్రాచలానికి పొంచి ఉన్న ముప్పు సమస్య ఇతర సమస్యలను పై కూడా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. అదేవిధంగా సీతారామ సాగర్ ప్రాజెక్టు పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి పనులు వేగవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు తదితర మంత్రులు పాల్గొనే ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం అనంతరం మణుగూరులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సంబంధించి అన్ని శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారు. హెలిపాడ్ తో పాటు సమీక్ష సమావేశానికి కావలసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా నేతృత్వంలో ఐటిడిపిఓ ప్రతిక్ జైన్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లు చేయనున్నారు.